నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 16 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణ శివారులో 17న జరగనున్న సీఎం కేసీఆర్ సిద్దిపేట ప్రగతి ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను మంత్రి హరీష్ రావు ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సభ ఏర్పాట్ల పై పలు సూచనలు చేశారు. సభకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగ్ స్థలాలను ఎక్కడికక్కడ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్భుతమైన మేనిఫెస్టో

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా అద్భుతమైన ప్రజా మ్యానిఫెస్టోను కేసీఆర్ విడుదల చేశారని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాదనుకున్న తెలంగాణ రాష్ట్రం సాధించడమే కాకుండా దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఎదిగేందుకు తెలంగాణ రాష్ట్రానికి బలమైన పునాది వేశారని అన్నారు. తెలంగాణలో మెజార్టీ ప్రజలు ఆధారపడ్డ వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేసే విధంగా ముందుచూపుతో కేసీఆర్ తీసుకున్న అనేక రైతు అనుకూల నిర్ణయాల వల్ల తెలంగాణ నేడు అన్నపూర్ణగా అవతరించిందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు దిమ్మ తిరిగే మేనిఫెస్టో కేసీఆర్ విడుదల చేశారని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలు డిపాజిట్ల కోసమే పోటీ తప్ప విజయం ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీదేనని ఆశాభావం వ్యక్తంచేశారు.

మాదిగల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక

హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నవంబర్ 23న మాదిగల సభ నిర్వహిస్తున్నట్లు పెద్ద సంఖ్యలో మాదిగలు హాజరై జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ సిద్ధిని రాజ మల్లయ్య మాదిగ కోరారు. దీనికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు సామాజిక, ఆర్థిక, న్యాయపరమైన రాజకీయ వాటా కోసం పోరాడాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా మాదిగలకి 23 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ టిఎస్ మండల, గ్రామ నాయకులు, సిద్ధిని రాజు, సిద్ధిని నాగరాజు, సిద్ధిని స్వామి, సిద్ధిని బాల నర్సింహులు, స్వామి, స్వామి నగరం, సిద్ధిని చిన్న రాజు, సిద్ధిని ప్రవీణ్, దుంపలపల్లి నాగరాజ్, నర్సయ్య, ఎల్లం, భాస్కర్ తదితరులున్నారు.

17న బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక అభివృద్ధి సీఎం కేసీఆర్ నాయకత్వం వహిస్తున్న బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, సీఎం ఆశీస్సులు, మంత్రి హరీష్ రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డి సహకారంతోనే దుబ్బాక నియోజకవర్గ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని 'మనకోసం కే.ఆర్.ఆర్' వ్యవస్థాపక అధ్యక్షుడు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి అన్నారు. దుబ్బాక అభివృద్ధిలో తానూ భాగస్వామిని కావాలన్న కోరిక మేరకు 17న బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు ప్రకటించారు. ఆదివారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రమాదాల నివారణ కోసం వాహనదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ చేస్తున్న రజనీకాంత్ రెడ్డి తన సేవలను మరింత అందించేందుకు రాజకీయాల్లోకి ఆవశ్యమని గ్రహించానన్నాడు. తన రాజకీయ భవిష్యత్తు బీఆర్ఎస్‌తోనే ఉంటుందన్న అంచనాతో 17న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో సుమారు 500 మందితో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. పర్వతాలు యాదవ్, గోపాల్ యాదవ్, కేఆర్ఆర్ సభ్యులు, పలువురున్నారు.

మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు

- జననీ సీడ్స్ జోనల్ మేనేజర్- కోటేశ్వరరావు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం బెజగమా గ్రామంలో నాంపల్లి సత్తయ్య పొలంలో జననీ సీడ్స్ ఆధ్వర్యంలో ఆకాష్ బీటీ విత్తనాలుపై ఆదివారము రైతు పత్తి క్షేత్ర ప్రదర్శన జరిగినది. ఈ ప్రదర్శనకు కంపెనీ జోనల్ మేనేజర్ ఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదర్శన వివిధ గ్రామాల నుంచి రైతులు 250 మంది పైగా పాల్గొని ఈ యొక్క పత్తి పంటను పరిశీలించరు. ఆకాష్ బిజీ పత్తి విత్తనం దగ్గర కాపుతో పూతకాతలతో చెట్టుకు 90 నుండి 100 వరకు కాయల వరకు ఉంటాయని రైతులు అన్నారు.. గులాబి రంగు పురుగు తెగుళ్ళకు, ఎటువంటి వాతావరణ పరిస్థితిలో అయినా తట్టుకుందన్నారు. జననీ సీడ్స్ వారి మెలైన వంగడాలు ఆకాష్ సర్కార్ జై కిసాన్ విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏరియా మేనేజర్‌లు నీరుడు కనకయ్య బిక్షపతి, రంజిత్ కుమార్ ఉగ్గం కోటేశ్వరరావు వంగూరి వినీత్ కుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-బెజ్జంకి: మండల పరిధిలోని బేగంపేట ప్రభుత్వోన్నత పాఠశాలలో 1993-94 సంవత్సరంలో విద్యనభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. విద్యను బోధించిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువ కప్పి ఘనంగా సన్మానించుకున్నారు. సుమారు 29 ఎండ్ల అనంతరం పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకుని సమయం గడుపుకోవడం అనందనీయమని పూర్వ విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

సీఎం చల్లని చూపుతో రూ.90 వేల కోట్ల అభివృద్ధి

బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్

నవ తెలంగాణ- సిద్దిపేట, హుస్నాబాద్ రూరల్

సీఎం కేసీఆర్ చల్లని చూపుతో 90 వేల కోట్ల రూపాయల అభివృద్ధి నియోజక వర్గంలో చేసుకున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ మొదటి శంఖారావం హుస్నాబాద్ నుంచి ప్రారంభమైందని , మన నియోజకవర్గము లక్ష్మీ నియోజకవర్గం అని కేసీఆర్ అంటున్నారని, 100 శాతం మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎంగా కేసీఆర్‌ను గెలిపించుకుందామన్నారు. 2014కు ముందు కరువు ఉన్న ప్రాంతంలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా సస్యశ్యామలం చేసుకున్నామని, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ పార్టీలు ప్రాజెక్టులు నిర్మాణం కాకుండా, రైతులకు నీరు అందకుండా అడ్డుపడ్డారని, కేసులు వేశారని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభించుకున్నామని, మూడవసారి సీఎంగా కేసీఆర్ ను గెలిపించుకొని గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసుకుని అందుబాటులోకి తెచ్చుకుందాం అన్నారు. ఎస్టీ తండాలకు రోడ్లు కావాలనా సీఎంను కోరగానే రూ 61 కోట్లు ఇచ్చారన్నారు.

చెప్పేది చేస్తాడు చెప్పనిది చాలా చేస్తాడు

సీఎం కేసీఆర్ మన అందరి కోసం మేనిఫెస్టోను ఈ రోజే విడుదల చేసి, నేరుగా ప్రజా ఆశీర్వాదం కోసం హుస్నాబాద్ కు వచ్చారని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ అన్నారు. కేసీఆర్ చెప్పిందే చేస్తాడని... చెప్పనిది చాలా చేస్తాడని అన్నారు. 22 సంవత్సరాల క్రితం తెలంగాణ తీస్తానని చెప్పి తెలంగాణ తెచ్చాడని, నీళ్లు తెస్తానని చెప్పి నీళ్లు తెచ్చాడని, 24 గంటల కరెంటు తేచాడని ఇలా చెప్పిందే చేస్తాడని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సతీష్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అమ్మవారికి అభిషేకం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో మహాకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా అమ్మవారు బాల త్రిపుర సుందర అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మొర్సు ప్రశాంత్ రెడ్డి, రైతు బంధు సమితి మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శివకుమార్ లు నవరాత్రులలో భాగంగా అమ్మవారి మాల దారణ వేసుకుని, అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొర్సు శంకర్ రెడ్డి, మొర్సు నరసింహారెడ్డి, మహేష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, శకిషోర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలోని పెద్ద చెప్పాల గ్రామానికి చెందిన ఓలపు రాములు (58) అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఓలపు రాములు కుటుంబ సభ్యులకు 50 బియ్యం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు, సబ్బండ కులాలకు, సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద చెప్పాల గ్రామ అధ్యక్షులు బాసం గారి కన్నారెడ్డి, ఉపాధ్యక్షులు మాసాపురం బిక్షపతి, బూత్ అధ్యక్షులు బింద్రం శివారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేరెళ్ల కిష్టయ్య గౌడ్, గొర్రె ఎల్లేష్, కంది కరుణాకర్, నిమ్మ రాజిరెడ్డి, సాదుల్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

5 గురుకి ఆమోదం, 6 గురికి ఖేదం

- కాంగ్రెస్ తొలి జాబితాలో
- సగం మందికి సంతోషం సగం మందికి టెన్షన్.. టెన్షన్
- బీఆర్ఎస్ నుంచి రోహిత్...
- బీజేపీ నుంచి చంద్రశేఖర్ పార్టీలో చేరగానే టికెట్
- తేలని బీసీ, మహిళా పంచాయతీ











నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల తోలి జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి జాబితాలో ఐదుగురికి ఆమోదం... ఆరుగురికి ఖేదం అన్నట్లుగా ఉంది. బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరికీ వెంటనే టికెట్ ఇవ్వడంతో పాత కాంగ్రెస్ లీడర్లను విస్మయానికి గురిచేసింది. బీసీలు, మహిళా పంచాయతీ తేలక పోవడంతో ఏ ఒక్కరికి టికెట్ కన్ఫర్మ్ కాలేదు. మరోపక్క సీపీఐ పొత్తు విషయంలో తుది నిర్ణయం అవనందున ఒక నియోజకవర్గంలో అభ్యర్థిని ఖరారు చేయలేదు అంటున్నారు.

కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తొలి జాబితాపై ఎంతో ఆశగా ఉన్న ఆశావాహులకు నిరాశ ఎదురయింది. తొలి జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో టికెట్ ఆశిస్తున్న నాయకుల్లో టెన్షన్ ఇంకా పెరిగింది. ఐదుగురికి చోటు లభించడంతో వాళ్ల మాత్రమే సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి మెదక్ సిద్దిపేట మూడు జిల్లాల్లో కలిపి 11 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిలో ఐదు నియోజకవర్గాలకు మాత్రమే తొలి జాబితాలో అభ్యర్థులను ఖరారు చేశారు. మరో ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థుల విషయంలో స్పష్టతకు రాలేకపోవడంతో పెండింగ్లోనే ఉండిపోయాయి. ఇప్పటివరకు ప్రకటించిన ఐదుగురు అభ్యర్థుల్లో ఇద్దరు ఎస్సీ అభ్యర్థులు కాగా ముగ్గురు ఓసీ సామాజిక వర్గం చెందిన వారున్నారు. టికెట్ల కోసం కొట్లాడుతున్న మహిలాలు, బీసీలకు కూడా తొలి జాబితాలో చోటు కల్పించకపోవడం ఆ వర్గాలను విస్మ యానికి గురి చేసింది.

ఐదుగురు అభ్యర్థుల ఖరారు

తొలి జాబితాలో ఐదుగురు అభ్యర్థుల పేర్లు ప్రకటించడంతో ఎన్నికల బరిలోకి దిగనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ఐదు నియోజకవర్గాలున్నాయి. సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభర్తీ గా సిట్టింగ్ఎ మ్మెల్యేగా ఉన్న తూర్పు జగ్గా రెడ్డి పేరు ప్రకటించారు. జహీరాబాద్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుంచి డాక్టర్ చంద్రశేఖర్, ఆందోల్ ఎస్సీ నీయోజకవర్గం స్థానానికి దామోదర్ రాజనర్సింహ పేరును ప్రకటించారు. మరో రెండు నియోజక వర్గాలకు ప్రకటించాల్సి ఉంది. అదేవిధంగా మెదక్ జిల్లాలో మెదక్ నియోజకవర్గం అభ్యర్థిగా మైనంపల్లి రోహిత్ రావును ఖరారు చేశారు. జిల్లాలో నర్సాపూర్ అభ్యర్థి విషయంలో స్పష్టత రాలేదు. సిద్దిపేట జిల్లా లో గజ్వేల్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేరును ఖరారు చేశారు. మిగతా మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఇక్కడ ఒక స్థానాన్ని సిపిఐకి కేటాయించాల్సి వస్తుందో ఏమో అనే ఆలోచనతో పెండింగ్లో పెట్టినట్లు చెబుతున్నారు.

ఆరు చోట్ల పెండింగ్

మరో ఆరు నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈ నియోజకవర్గంలో అభ్యర్థుల ఖరారు విషయంలో అధిష్టానానికి స్పష్టత రాలేదు. ఇద్దరు ముగ్గురు టికెట్ల కోసం పోటీ పడుతుండడంతో ఎవరిని ఖరారు చేయాలనే విషయంలో చర్చిస్తున్నారు. గెలిచే నాయకులకి టికెట్లు ఇవ్వాలని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్టానానికి బీసీ మహిళల డిమాండ్ కూడా తలనొప్పిగా మారినట్లు చెబుతున్నారు. ఇప్పటివరకు ప్రకటించిన ఐదుగురులో ఇద్దరు వేసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు కాగా మరో ముగ్గరు ఓసి సామాజిక వర్గ వర్గానికి చెందినవారు ఉన్నారు ఎవరికిశాలు చోటు తగ్గలేదు దీంతో మిగిలిన ఆరు స్థానాల్లో బీసీలు మహిళలకు ఛాన్స్ వస్తుంది ముఖ్యంగా పటాన్చెరువు నర్సాపూర్లో ఇద్దరు బీసీ నాయకుల పేర్లు పరిశీలనలో ఉన్నట్టు చెబుతున్నారు పటాన్చెరు టికెట్ కాట శ్రీనివాస్ ఆశిస్తుండగా, నర్సాపూర్ టికెట్‌ను గాలి అనిల్ కుమార్ కోరుతుండడంతో టికెట్లు వచ్చే అవకాశం ఉందంటున్నారు నర్సాపూర్లో ఆవుల రాజిరెడ్డి సైతం టికెట్ కోసం తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పెద్దలు చర్చిస్తున్నట్లు వినిపిస్తుంది. నారాయణఖేడ్ విషయంలో సంజీవరెడ్డి, సురేశ్‌షెట్కార్‌ల మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటీ ఉండడంతో కాంగ్రెస్ నాయకత్వానికి ఇబ్బంది ఏర్పడుతున్నాయని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. సిద్దిపేట జిల్లాలో దుబ్బాక, సిద్దిపేట, హుస్నాబాద్ టికెట్ల కోసం కూడా పోటీ ఉన్నది. హుస్నాబాద్ విషయంలో శ్రావణ్ రెడ్డి వర్సెస్ పొన్నం ప్రభాకర్ మధ్య తీవ్ర విభేదాలున్నాయి. ఆ స్థానాన్ని సీపీఐకి ఇచ్చే యోచన చేస్తున్నట్లుగా చెబుతున్నారు. నారాయణఖేడ్‌లో సురేష్ షేట్కర్ వర్సెస్ సంజీవరెడ్డి మధ్య సఖ్యత లేదు. దుబ్బాకలో శ్రీనివాస్ రెడ్డి ముందు వరసలో ఉన్నారు. కత్తి కార్తీక కూడా బీసీ, మహిళా కోటాలో టికెట్ కోరుతున్నారు. సిద్దిపేటలో బలమైన అభ్యర్థిని బరిలోకి దించాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది.

ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ(ఎం) మాత్రమే

- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

దేశంలో పేద ప్రజల పక్షాన వారి సమస్యలపై పోరాడేది సీపీఐ(ఎం) పార్టీ ఒకటి మాత్రమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న మూడు రోజుల శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద బిజెపి వలన దేశంలో అశాంతి నెలకొన్నదని, ప్రజలపై భారాలు మోపి ప్రజల నడ్డి విరిసిందన్నారు. నిరుద్యోగం పెంచి పోషించిందని అన్నారు. దేశ సంపద ను పెట్టుబడిదారులకు దోచి పెట్టిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. నిరుద్యోగ యువత జీవితాలతో అడుకుంటుందన్నారు. రైతు రుణ మాఫీ అమలు కాలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ప్రమాదం జరిగిన అధికారులు స్పందించటం లేదనీ అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల పక్షాన నిలబడుతున్నది సీపీఐ (ఎం) అని ఎన్నికలలో ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. రాజయ్య, మాణిక్యం, నాయకులు యాదగిరి, యాదవరెడ్డి, నర్సింలు, కృష్ణ పాల్గొన్నారు.

ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు



నవతెలంగాణ-మిరు దొడ్డి

హైదరాబాదులో నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. మిడిదొడ్డి మండలం కాసులాబాద్, మల్లుపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వుకు ఓటు వేసి తనను అధిక ఆధిక్యంతో గెలిపించాలని కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధిగా అమలు చేయడానికి తనవంతు కృషి చేస్తున్నానన్నారు. దుబ్బాకలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి తాను కృషి చేశానన్నారు. అధికార పార్టీ అనుచరులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆరోపించారు. దుబ్బాక నియోజకవర్గం సమస్యలను శాసనసభలో ప్రశ్నించి పరిష్కరించానన్నారు. లింగుపల్లి రుద్రారంతో పాటు పలు గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధి కోసం సొంత నిధులు ఖర్చు పెట్టి దేవాలయాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడం జరిగిందన్నారు. సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి తనకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అనంతరం కాసులాబాదు, మల్లు పల్లి గ్రామాలకు చెందిన పలువురు భాజపాలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రోశయ్య, నాయకులు బిక్షపతి, అమర్, స్వామీ, మల్లేశం, భాను, నారాయణరెడ్డి, శ్రీనివాస్, కనకరాజు, పూడూరి రాజు, మైపాల్, నాగరాజు, రవి, ఆశయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- కర్ణాటక మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పాటిల్



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని, బీజేపీని గెలిపించడానికి కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని కర్ణాటక బీజేపీ మాజీ ఎమ్మెల్యే, జిల్లా ఎన్నికల ఇంచార్జి రాజ్ కుమార్ పాటిల్ అన్నారు. ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మోకిడి నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో సిద్దిపేట నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలనను ప్రజలు ఇంటికి పంపిస్తారన్నారు. పార్టీ బలోపేతం, అధికారమే లక్ష్యంగా బేదాభిప్రాయాలు పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం, దేశ అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమన్నారు. భవిష్యత్తులో కూడా దేశం అన్ని రంగాల్లో ముందుకు పోవాలంటే బిజెపిని గెలిపించుకోవాలన్నారు. వ్యక్తిగత పనులు పక్కనపెట్టి ఎన్నికల వరకు పార్టీ కోసం కష్టపడాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మోడీ సారథంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యాసాగర్, వంగ రాంచంద్రారెడ్డి, ఉపేందర్ రావు, ఉడుత మల్లేశం, కోడూరి నరేష్, పత్రి శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, పరుశరాములు, కుమారస్వామి, బుగ్గ రాజు, కొత్తపల్లి వేణుగోపాల్, బైరి శంకర్, తొడుపునూరి వెంకటేశం, అంబటిపల్లి శ్రీనివాస్ ,యాద మల్లు, గోనె మార్కండేయులు, వివిధ బూత్ కమిటీల అధ్యక్షులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

సౌమ్యుడు... మంచివాడు... మన శాసనసభ్యులు సతీష్ కుమార్

- మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట, హుస్నాబాద్ రూరల్

సౌమ్యుడు, మంచివాడు, చల్లని వాడు, మృదుస్వభావి, మన శాసనసభ్యులు ఎమ్మెల్యే సతీష్ కుమార్ అని మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇక్కడ నుండే సీఎం కేసీఆర్ శంఖారావం పూరించడంతో 88 సీట్లు వచ్చాయని, ఇప్పుడు కూడా ఇక్కడ నుండే మొదటి ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించడానికి వచ్చారని అన్నారు. మన సీఎంకు హుస్నాబాద్ అంటే ప్రేమ, నమ్మకం, గురి అని, ఈ మట్టిపై అంత మహిమ ఉందన్నారు. ఎల్లమ్మ దయవల్ల 100 సీట్లు గెలుచుకుంటామన్నారు. ఈరోజు మన కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చూస్తుంటే ప్రజల హృదయాలు ఉప్పొంగిపోతున్నాయని , ప్రతిపక్ష పార్టీల గుండెలు వణికి పోతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పడని, ఏపీ నుంచి ఢిల్లీకి పోతున్నా అని... తెలంగాణ తెచ్చి తిరిగి తెలంగాణలో అడుగు పెడతానని చెప్పి ఆ విధంగానే తెలంగాణ తెచ్చారన్నారు. హుస్నాబాద్ ఒకప్పుడు కరువు ప్రాంతంగా ఉండేదని ఇప్పుడు పచ్చదనంగా మారిందన్నారు. హుస్నాబాదుకు గోదావరి నీరు, రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ తీసుకువచ్చారని అన్నారు. మన లంబాడి అక్కాచెల్లెళ్ల కష్టాలు చూసి ఇంటింటికి నీరును అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కెప్టెన్ లక్ష్మీకాంతరావు పాల్గొన్నారని అన్నారు. హ్యాట్రిక్ సీఎంగా మన కేసీఆర్ ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని, ఎమ్మెల్యేగా తిరిగి సతీష్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ రాజ్యసభ సభ్యులు కేశవరావు, కెప్టెన్ లక్ష్మీకాంతారావు, హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, సిద్దిపేట జడ్పీ చైర్మన్ రోజా శర్మ , సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి, జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారేడ్డి, టిఆర్ఎస్వి నాయకులు ఇంద్రనిల్ బాబు , మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, జడ్పిటిసి మంగ, ఎంపీపీలు లకావత్ మానస సుభాష్, బాలోతు లక్ష్మీ బీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజారిటీతో సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తాం

- తెలంగాణ స్టేట్ యూత్ వింగ్, ఏజెడ్ ఫౌండేషన్ జుబైర్ పాషా



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మూడోసారి సీఎం కేసీఆర్‌ను లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ జెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జుబేర్ పాషా అన్నారు. ములుగు మండలం బండ మైలారం నుంచి కొమురవెల్లి వరకు గ్రామస్తులు సీఎం కేసీఆర్ గెలుపు మద్దతుగా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను జుబేర్ పాష జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంకణబద్ధంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలు మూడోసారి సీఎంగా లక్ష మెజారిటీతో గెలిపించాలని బ్రహ్మ రథం పడుతున్నారని పేర్కొన్నారు. బాండ మైలారం నుంచి కొమురవెల్లి వరకు పాదయాత్ర నిర్వహించడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు మరింత అభివృద్ధిని చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల కోసం గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని సీఎం కేసీఆర్ సాధించారన్నారు. పేద ప్రజలపై ఉన్న మక్కువతో దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సీఎం కేసీఆర్‌ను మించిన నాయకులే లేరని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ములుగు మండలంలోని ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీకే మద్దతు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఓట్ ఫర్ కార్ సీఎం కేసీఆర్ అగైన్ అనే నినాదంతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,ఉప సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య



నవతెలంగాణ-జోగిపేట

పట్టణ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య అన్నారు. ఆదివారం అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 15,18 వార్డులలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. దోబీ గల్లీలోని చౌక్ వద్ద కాలనీ ప్రజలు వేసిన చెత్తని అక్కడ వేయకుడదని దీని వలన దోమలు చేరి చుట్టుప్రక్కల గల ప్రజలకు తీవ్ర అనారోగ్యలకు గురవుతారని తెలిపారు. స్పెషల్ శానిటేషన్‌లో భాగంగా 20 ప్రైవేట్ లేబర్ లతో గడ్డి మందు, దోమల మందు పిచికారీ చేసి మురికి కాలువలను శుభ్రం చేశారు. ప్రతి రోజు, ప్రతి వాడకి మీ ఇంటికి మున్సిపల్ సిబ్బంది వచ్చి అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తారన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోని వారికి మున్సిపల్ చట్టం ప్రకారం జరిమానా విధించడమే కాకుండా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్. సురేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పడిగే సత్యం, పులుగు గోపి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినయ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఆసియాలోనే ఆదర్శవంతంగా సంఘం రేడియో



నవతెలంగాణ-ఝరాసంగం

డిడిఎస్ మహిళల గొంతు రేడియో చుట్టూ, ఊర్ల చుట్టు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రసారమవుతు ఆసియాలోనే ఆదర్శవంతంగా ధ్వనిస్తోందని యునెస్కో కమ్యూనిటీ మీడియా, ప్రొఫెసర్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ డాక్టర్. కంచన్ కె మాలిక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామ శివారులో గల పచ్చ సాలే ఆవరణలో సంగం రేడియో 15వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యునెస్కో కమ్యూనిటీ మీడియా, ప్రొఫెసర్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ కంచన్ కె మాలిక్, జాతీయ చలనచిత్ర అవార్డు గ్రహీత బి నర్సింగ్ రావు, రిటైర్డ్ ప్రోగ్రామ్ డైరెక్టర్, దూరదర్శన్ గుల్బర్గా ఎం బి పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేపట్టి అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా సంఘాలకు సత్కరించారు. అనంతరం "సౌండ్స్ ఆఫ్ సాయిల్" అనే పాటల, కథల పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమిష్టి కృషితోనే వ్యవసాయంలో చిరుధాన్యాలను సాగు చేయడం, వాటి వినియోగం వల్ల ఉపయోగాలను సంఘం రేడియో ద్వారా తమ జ్ఞానాన్ని బయటి వారికి అందించడం అభినందనీయమన్నారు. ఒక గ్రామంలోనే ప్రత్యేకమైన కుటుంబం ఉంటుందని, మహిళలలో స్ఫూర్తిదాయకమైన చైతన్యం కనబడుతుందన్నారు. రాజకీయ పార్టీల ద్వారా వచ్చే చైతన్యం కాకుండా మహిళల సమిష్టి కృషితో వచ్చే చైతన్యం ఎంతో అభినందనీయమన్నారు. మహిళా రైతులు తమకు రావలసిన ఉపయోగాలపై సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ డైరెక్టర్ రుక్మిణి, మహిళా సంఘల సభ్యులు జనరల్ నర్సమ్మ, అల్గోల్ నర్సమ్మ, చెంద్రమ్మ, మాణిక్యం పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కాట దంపతులు

- బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

నవతెలంగాణ-అమీన్ పూర్




అమీన్ పూర్ మున్సిపాలిటీ నవ్య కాలనీ రోడ్ వద్ద నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్‌లు ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి నూతనంగా పాడించిన పాటను ఆవిష్కరించారు. వాణి నగర్ కాలనీ రవి గౌడ్, మంజీరా కాలనీ ఎల్లయ్యల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి 60 మంది కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫామ్ అందుకున్న మహిపాల్ రెడ్డి

సంబరాలు చేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-పటాన్ చెరు





బిఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మహిపాల్ రెడ్డి ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు. బీఫామ్‌తో పాటు బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల దీవెనలతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొని హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

ప్రారంభమైన శరణ నవరాత్రి పూజలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలో రేజింతల్ గ్రామంలో హనుమాన్ మందిర్ ఆలయం వద్ద మొదటి రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో పూజలు నిర్వహించారు. పూజారి సిద్దు స్వామిచే వేదమంత్రాలతో కుంకుమ పసుపుతో అమ్మవారికి గాగ్రామస్తులు పూజలు చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. తొమ్మిది రోజుల పాటు నిత్యం పూజలు అమ్మవారి పూజలు జరగనున్నాయి ......

గ్రామ చౌరస్తాల్లో రాజకీయ చర్చలు

నవతెలంగాణ-న్యా ల్‌కల్



మండలంలో గ్రామాల చౌరస్తాలలో న్యాల్ కల్, గంగావార్ , చాల్కీ , ముంగీ , ఏక్కడ చూసిన రాజకీయ పార్టీల చర్చలే కొనసాగుతున్నాయి. గ్రామాలలో ఎక్కడ చూసినా ఎన్నికల వాతావరణ కనిపిస్తుంది. ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలకు బలోపేతం చేసుకునేందుకు గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నారు. ఏ హెూటళ్లలో ఏక్కడ చూసిన కూడా అదే ముచ్చట కనిపిస్తుంది ఎమ్మెల్యే అభ్యర్థులు గ్రామాల్లో కార్యకర్తలను ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు కూడా చేసి ప్రచారాన్ని మొదలు పెడుతున్నారు.

ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుంది

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలోని డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం నివాసం వద్ద గంగాధర్ శర్మ చేతులమీదుగా అమ్మవారి పోగు బంగారి కార్యక్రమం నిర్వహించారు. గణపతి హెూమం జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గంలోని అమ్మవారి మాల వేసుకున్న బంజారా సోదరులకు మహారాష్ట్రలోని పౌర అమ్మవారిని దర్శించుకొనుటకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బంజారా సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

పాదయాత్రగా తరలి వెళ్లిన భక్తులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామ భక్తులు తుల్జాపూర్ భవానీ మాత దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు దసరా పండుగకు తుల్జాపూర్ భవాని మాత ఆలయానికి ప్రతి ఏటా ఇక్కడి యువత పాదయాత్రగా వెళ్తారు. దసరా పండుగకు తుల్జాపూర్ అమ్మవారిని దర్శించుకుంటామని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం తుల్జాపూర్ భవాని మాత మెక్కులు చెల్లించుకుని దర్శించుకుంటామన్నారు. పాదయాత్ర వెళ్లిన వారిలో నాగిశెట్టి, కిష్టన్న, మోహన్ రెడ్డి , ఎస్.జగన్నాథ్ రెడ్డి, శశికిరణ్ రెడ్డి, నవీన్, తదితరులు ఉన్నారు.

కలశ యాత్రలో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



దుర్గా మాత నవరాత్రులను పురస్కరించుకొని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీహార్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన మహిళలు కలశ యాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రకు బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ వీధుల్లో మహిళలు పెద్ద ఎత్తున కలశాలను తలపై పెట్టుకుని స్థానిక దుర్గామాత ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కలశ యాత్రను మునిసిపాలిటీలో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విభిన్న రాష్ట్రాల ప్రజల ఆచారా సాంప్రదాయాలను గౌరవిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వి.ప్రమీల, వి. ప్రత్యుష, నటీమణి, జె.జె. సింగ్, శ్రీమన్నారాయణ, రాజారామ్, చంద్రశేఖర్, దుర్గవతి దేవి, పరంశీల,ఆశ, సుమిత్ర, హరేరామ్, విజయ్, నవీన్, "మా అంబి మహిళా సేవా సమితి" సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఫామ్ తీసుకున్న మహా రెడ్డి భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డికి బీఫామ్‌ను ఆదివారం అందజేశారు. నారాయణ ఖేడ్ పట్టణంలోని యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి నాయకత్వంలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మహా రెడ్డి రోషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో ఉంటూ ప్రజలతో మమేకమై పనిచేస్తున్న నాయకుడు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు మళ్లీ ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్, జెడ్పీటిసి లక్ష్మీ రవీందర్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యం


నవతెలంగాణ-అమీన్ పూర్



కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యం పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్‌లు స్పష్టం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ తులసివనం కాలనీ వాసులతో సమావేశమై కాలనీవాసుల వారి సమస్యలు తెలుసుకొన్నారు. ఇసుకబావి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలు ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ప్రతి మహిళకు 2500 ఇస్తామని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, రైతు కూలీలకు, భూమి లేని రైతులకు సైతం రైతు భీమా పథకం వర్తింపజేస్తామన్నారు. పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరికలు

నవతెలంగాణ-సంగారెడ్డి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ లియాకత్ అలీ తన అనుచరులతో కలిసి చింతా ప్రభాకర్ అధ్వర్యంలో మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం హైదరబాద్‌లోని మంత్రి హరీష్ రావు కార్యాలయ ఆవరణలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దినేష్ సింగ్, మహమ్మద్ , కృష్ణ, ముజాహిద్ అలీ, రఫీ, హిమం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, నాగరాజ్ గౌడ్, రషీద్, ముజాహిద్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-మునిపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఆదివారం మునిపల్లి మండలంలో భా రాస కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని, బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. బారాస పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మండల బారాస పార్టీ అధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సదాశివపేట

సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా సదాశివపేట పట్టణంలో బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు సంతోషంతో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కేసీఆర్ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, ఈసారి కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని, బిఆర్ఎస్ నాయకులు ఆనందోత్సవంతో ప్రజలకు మంచి జరుగుతుందని బాణాసంచ పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు ఇంద్రమోహన్ గౌడ్ , సత్యం గౌడ్,శ్రీనివాస్, మైనారిటీ నాయకులు కామెల్, కొత్తగొల్ల సోమశేఖర్ యాదవ్,తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట

కేసీఆర్ మేనిఫెస్టో రిలీజ్ చేసిన సందర్భంగా ఆదివారం జోగిపేట పట్టణంలోని హనుమాన్ చౌరస్తాలో బాణాసంచాలు కాల్చి, సీట్లు తినిపించుకుంటూ కార్యకర్తలకు సంబరాలు చేసుకున్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అందోలు బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ బీఫామ్ అందుకోవడం శుభ పరిణామమన్నారు. రాబోవు ఎన్నికల్లో గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మల్లయ్య మల్లికార్జున్, లక్ష్మీకాంతరెడ్డి, చాపల వెంకటేశం, సార శ్రీధర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-జిన్నారం

పటాన్‌చెరు బీఆర్ఎస్ అర్థిగా గూడెం మహిపాల్ రెడ్డి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫారం అందుకున్న నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు టపాసులు కాలుస్తూ సీట్లు పంచుకున్నారు. మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయకుడు రాజేష్ ఆధ్వర్యంలో జై జీఎంఆర్ జై కేసీఆర్ అంటూ భారీ నినాదాలు చేశారు. బిఆర్ఎస్ శ్రేణులు సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్, సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవలు బృందాలకు స్వీట్లు తినిపిస్తూ హ్యాట్రిక్ హ్యాట్రిక్ జీఎంఆర్ కేసీఆర్ అంటూ బీ ఆర్ ఎస్ శ్రేణులు ఉత్సాహభరితంగా కేరింతల కొడుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు నాయకోటి రాజేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గోపగోని శ్రీనివాస్, గౌడ్ శ్రీధర్ గౌడ్, నిఖిల్ గౌడ్, మల్లేష్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ యువత కార్యకర్తలు తదితరులు పాల్గొని ఘనంగా సంబరాలు నిర్వహించారు.







అందోల్ కాంగ్రెస్ అభ్యర్థిగా దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ జోగిపేట



అందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, సి డబ్ల్యూ సి మెంబర్ దామోదర రాజరాసింహ పేరు ఖరారు అయ్యింది.1989 సంవత్సరం నుంచి అందోలు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో ఉంటున్నారు. ఎమ్మెల్యే సాయి నుంచి ఉప ముఖ్యమంత్రి వరకు పదవులను అలంకరించారు. కాంగ్రెస్ అధిష్టానం ఈసారి కూడా ఆయనకే టికెట్ల కేటాయించింది.

పదవులు:

- రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ (1992)
- ప్రాథమిక విద్య శాఖ మంత్రిగా (2007-08)
- మార్కెటింగ్ శాఖ మంత్రి గా (2009-10)
- ఉన్నత విద్య, సాంకేతిక విద్య, డిప్యూటీ సీఎం (2013-14)

బయోడేటా....

సిలారపు దామోదర రాజనర్సింహ
తండ్రి: రాజనర్సింహ
తల్లి: జానాబాయి
భార్య: పద్మిని
కూతురు: త్రిష
పుట్టిన రోజు: డిసెంబర్ 5, 1958
కులము: ఎస్ సీ మాదిగ
విద్యార్హతలు: బీఈ, సివిల్
స్వస్థలం: బేగంపేట, సికింద్రాబాద్
1989, 2004, 2009 లో ఎమ్మెల్యే గా గెలిచారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-గుమ్మడిదల



పటాన్‌చెరువు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు గిద్దె రాజు పార్టీ అధిష్టానాన్ని కోరారు. బీజేపీలో సుమారు 33 సంవత్సరాల నుంచి వివిధ స్థాయి పదవుల్లో కొనసాగుతున్నానని ఆయన తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తనకు పటాన్చెరువు టికెట్లను కేటాయించాలని రాష్ట్ర పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

సంగారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా జగ్గారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మూడవసారి తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి)కి కేటాయించారు. ఆదివారం ప్రకటించిన అభ్యర్థులలో సంగారెడ్డి నియోజకవర్గం నుంచి వరుసగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మూడవసారి జగ్గారెడ్డి పేరు వెల్లడించారు. నాలుగు సార్లు పోటీ చేస్తే ఒక్కసారి ఓడిపోయాడు టిఆర్ఎస్ నుంచి మొదటిసారిగా విజయం సాధించగా, కాంగ్రెస్ పార్టీ నుంచి రెండుసార్లు విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి ఒక్కసారి ఓడిపోయారు

బయోడేటా

పేరు : తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి)
జననం : 07.07.1966
భార్య : నిర్మల రెడ్డి
కొడుకు : భరత్ సాయి రెడ్డి
కూతురు : జయ రెడ్డి
గ్రామం : ఇంద్రకరణ్
మండలం : కంది
నియోజకవర్గం : సంగారెడ్డి
జిల్లా : సంగారెడ్డి
విద్యాభ్యాసం : ఎస్ ఎస్ సి

రాజకీయ ప్రస్థానం

1986లో భారతీయ జనతా పార్టీ తరఫున సంగారెడ్డి పురపాలక సంఘం కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, 1995లో సంగారెడ్డి పురపాలక సంఘం చైర్మెన్ అయ్యారు. 2004లో జరిగిన శాసనసభ ఎన్నికలలో సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరఫున 12వ ఆంధ్రప్రదేశ్ శాసనసభ పోటీచేసి తన సమీప ప్రత్యర్థి అయిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కె. సత్యనారాయణపై 17,676 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున మళ్ళీ 13వ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికై 2012 నుంచి 2014 మధ్య ప్రభుత్వ విప్‌గా పనిచేశాడు. 2014 శాసనసభ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి టీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ చేతిలో 29,814 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యాడు. 2014లో లోకసభ ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరి ఆ పార్టీ తరఫున మెదక్ లోకసభ నియోజకవర్గం నుండి పోటీచేసి తెరాస చేతిలో ఓడిపోయారు. మెదక్ ఎంపీగా పోటీచేసి ఓడిపోయిన తరువాత 2015లో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2018 శాసనసభ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి టీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ పై 2,522 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఆయన 2018లో శాసనసభలో పబ్లిక్ ఎస్టిమేట్స్ కమిటీ (పీఈసీ) సభ్యుడిగా ఉన్నాడు.

కేసీఆర్ ఆశీర్వాదం.. ప్రజల అభిమానం..హ్యాట్రిక్ విజయానికి నాంది

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్ చెరు

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం..పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల అభిమానంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేసే హ్యాట్రిక్ విజయానికి నాంది పలుకుతామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే జీఎంఆర్ పటాన్చెరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బీఫామ్ అందుకున్నారు. పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడవ సారి కూడా అవకాశం రావడం ఆనందంగా ఉందని, గడపగడపకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి ఆదరాభిమానాలతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తామన్నారు. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఆదర్శప్రాయంగా నిలిపామని తెలిపారు. ప్రతి ఇంట్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించి పల్లెలను ప్రగతి బాటలో పయనింప చేశామని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రెండుసార్లు పటాన్చెరు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతోపాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ హ్యాట్రిక్ విజయాన్ని అందించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందిస్తామన్నారు.

ఇది ప్రజల మేనిఫెస్టో

రాష్ట్రంలోని అన్ని వర్గాల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం అలుముకున్న చీకటిని పారద్రోలే విధంగా పాలసీలు రూపొందించి.. పదేళ్లలో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. పెరిగిన సంపదను ప్రజలకు పంచాలన్న లక్ష్యంతో మేనిఫెస్టో రూపొందించారని తెలిపారు.హామీ ఇస్తే అమలు చేసే వరకు నిద్రపోని వ్యక్తిత్వం గల సీఎం కేసీఆర్.. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



ఇదిలా ఉంటే.. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి మా నినాదం.. సంక్షేమం మా విధానం

- అభివృద్ధికి ప్రతీక అమీన్పూర్ మున్సిపాలిటీ
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్పూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ప్రారంభం
- ఆత్మీయ స్వాగతం పలికిన కాలనీవాసులు.. పార్టీ కార్యకర్తలు
- మా మద్దతు మీకే అన్న.. కాలనీ మహిళల ఆశీర్వాదం



నవతెలంగాణ-అమీన్ పూర్

కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు కొనసాగాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదించి, హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వెదిరి టౌన్షిప్, హెచ్ఎంటి కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెదిరి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గత పదేళ్ల కాలంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రగతిని వివరించారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా అమీన్పూర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసి రూ.150 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టామని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో సిసి రోడ్లు యూజీడీలు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు అందించడంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ సంపూర్ణ మద్దతును ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు కల్పన ఉపేందర్ రెడ్డి, రాజేశ్వరి, స్థానిక ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జిన్నారంలో ముగిసిన స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-జిన్నారం: మండల కేంద్రమైన జిన్నారంలో గల గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళాశాల ప్రాంగణంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న సెవెంత్ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ క్రీడలు ఆదివారంతో ముగిసాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు మూడు రోజులపాటు నిర్వహించిన స్పోర్ట్స్ మీటిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. పలు జట్లు, వ్యక్తిగత ఈవెంట్లలో సూపర్‌లను ఆకట్టుకునే ప్రదర్శనను కనబరిచి పలువురు విద్యార్థులు, వివిధ క్రీడాంశాలలో బహుమతులను గెలుచుకున్నారు. టీం ఈవెంట్‌లో కూడా రసవత్తరంగా పోటీలు విజేతలకు స్థానిక గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి బృందం బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అని స్పోర్ట్స్ మీట్ కు హాజరైన పలువురు టీచర్లు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడే విధంగా స్పోర్ట్స్ మీట్ ముగింపు సందర్భంగా బతుకమ్మ ఊరేగింపు సంబరాలను నిర్వహించారు

జనాకర్షక మేనిఫెస్టో



- టి ఎస్ ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో జన ఆకర్షక మేనిఫెస్టో భారత దేశంలోనే చరిత్ర సృష్టించని ఉందని టీఎస్ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్, డి సి ఎం ఎస్ చైర్మన్ శివకుమార్‌లు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం కల్పిస్తూ మేనిఫెస్టోను రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా రైతుబంధును ప్రతి ఎకరాకు పదివేల నుంచి 16 వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం రైతులందరిలో నూతన ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. వికలాంగుల పెన్షన్ 6016 కు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో వికలాంగులందరూ హర్షద్వాలాలతో మేనిఫెస్టో స్వాగతం పలుకుతున్నారని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్ని విధాల కార్యక్రమాలను చేపడుతున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో మైనార్టీల సంక్షేమానికి నేడు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి చూపిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిరుపేదలైన అన్ని కుటుంబాలకు కేవలం రూ.400కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని ప్రకటించారన్నారు. ఇది అన్ని వర్గాల వారికి లాభం చేకూరుతుందన్నారు. అగ్రవర్ణ నిరుపేదల కోసం 119 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు పెట్టడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు రాష్ట్ర సరిహద్దులో కర్ణాటక ప్రభుత్వ పాలన ఉంది అక్కడ పథకాల అమలు ఏ విధంగా జరుగుతుందో అందరికీ తెలుసన్నారు. అక్కడి ఆరు పథకాలను తీసుకువచ్చి ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు సూత్రా లని ప్రజల మధ్య పెట్టేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. అసైన్మెంట్ భూములన్నింటికీ పట్టా భూములుగా మార్పు చేస్తామని ప్రకటించడంతో అట్టడుగు వర్గాలకు చెందినటువంటి వారందరిలో హర్షధ్వనాలు వ్యక్తమవుతున్నా యన్నారు. దేశంలో ఏ నాయకుడు కూడా ఈ విధమైన మేనిఫెస్టోలో తయారు చేయలేదని కాంగ్రెస్ పార్టీ వారు త యారు చేస్తున్న మేనిఫెస్టోలో ఎన్నికల అనంతరం చూడవ పొట్లాలు కట్టుకోవడానికి పనికి వస్తున్నాయని విమర్శిం చారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మేనిఫెస్టోలో పొందుపరచని కార్యక్రమాలు కూడా ఎన్నో అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు.

నేటి నుంచే ప్రచారం

సోమవారం ఉదయం 8 గంటలకు న్యాలకల్ మండలంలోని సిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి న్యాల్కల్ మండలం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్, నాయకులు మోతీరాం ,అబ్దుల్లా, సయ్యద్ మోహియోద్దీన్ ,బాబి, కాశీనాథ్, కరణ్ రాజ్, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి రోడ్డుపై మిఠాయిలు పంపిణీ చేసుకొని బాణా సంచాలు పేల్చి సంబరాలు నిర్వహించారు.

గ్రామాల్లో వైభవంగా దసరా శరన్నరాత్రులు

- మండపాల్లో కొలువుదీరిన దుర్గాదేవి

నవతెలంగాణ-ఝరాసంగం: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మండపాలు ముస్తాబు చేసి దుర్గాదేవి ఉత్సాహ మూర్తులను ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని ఎల్గోయి, కుప్పానగర్, మాచ్నూర్, బర్దిపూర్, క్రిష్ణపూర్ తదితర గ్రామాలతో పాటు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో దుర్గాదేవి ఉత్సవ మూర్తిని ఏర్పాటు చేశారు. ఆదివారం నుంచి ఈనెల 23వ తేదీ వరకు వేడుకలు జరుగుతాయి. తొమ్మిది రోజులపాటు రోజుకో అవతారం తో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

సోమవారం | 16 అక్టోబరు 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎంపీటీసీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కే. వెంకటపూర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధరాములు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి చొరవతో ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో పాతకొత్త అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి లంబాడి స్వామి, అక్కల చంద్రం, అక్కల సత్యం, తదితరులు పాల్గొన్నారు

శబరిమలైకు బయల్దేరిన అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధిలో బస్వాపూర్ పరిసరాల్లో ఉన్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములు 40 రోజులపాటు దీక్షలో ఉన్నారు. ఆదివారం ఇరుముడితో శబరిమలైకి బయలుదేరుతున్న క్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మనోష్టతో 40 రోజులపాటు దీక్షలో ఉంటూ ఇరుముడితో శబరిమలైకి బయలుదేరడం పుణ్య దర్శనం శుభప్రదంగా జరగాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కోరుకున్నారు.

ఘనంగా డా.బీవీ రాజు 103 వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నర్సాపూర్





నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం బీవీ రాజు కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ పద్మభూషణ్ డాక్టర్ బీవీ రాజు 103 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ఉన్న బివి రాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే మాట్లాడుతూ స్వర్గీయ బీవీ రాజు మారుమూల ప్రాంతమైన నర్సాపూర్‌లో ఇంజనీరింగ్ కళాశాల ను స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అటువంటి మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం బీవీ రాజు జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి, డాంగోరియా ఆసుపత్రి, వృద్ధాశ్రమలో రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపి రాజు, ఏవో అశోక్ రెడ్డి వివిధ విభాగాధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఆలయ చైర్మన్ ఎస్. బాలాగౌడ్,ఈఓ పి.మోహన్ రెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో ఆదివారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు దంపతులు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆయన వెంట ఆలయ చైర్మన్ ఎస్ బాలాగౌడ్, ఈఓ.పి.మోహన్ రెడ్డిలున్నారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి గోకుల్ షెడ్‌లో ప్రతిష్ఠించిన అనంతరం నవరాత్రుల ఉత్సవ పండితులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మొదటి రోజైన ఆదివారం శైల పుత్రి(బాలాత్రిపుర సుందరీ దేవి)గా ముదురు పసుపు వర్ణంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. నవరాత్రుల సందర్భంగా ఏడుపాయలకు వచ్చేభక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మానెమ్మ కిషన్, ఎన్.సిద్దిరాములు, యూ.వెంకటేశం, డి.మనోహర్, పి.రఘువీర్, ఎం.నాగభూషణం, ఏ. మోహన్ రావు, ఎస్. సాయిలు, యూ.పెంటయ్య, ఆర్.చక్రపాణి, కె.యాదగౌడ్, ఆర్. బాగారెడ్డి, కె.శ్రీనివాస్ రావు, శంకర్ శర్మ సర్పంచ్‌లు తిమ్మయ్య గారి గురుమూర్తి గౌడ్, సంజీవరెడ్డి, కుమ్మరి జగన్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, సాయిబాబా, నరేష్, మహేష్, యాదగిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- జిల్లా కోశాధికారి నర్సమ్మ

నవతెలంగాణ-మెదక్



గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని జిల్లా కోశాధికారి నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మెదక్‌లో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బందికి మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోతే ఏవిధంగా కుటుంబ పోషణ జరుగుతుందన్నారు. గ్రామాలలో పారిశుధ్య పని ఎలా నిర్వహిస్తారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో పారిశుద్ధ పనులు నిర్వహించడం, వీధి లైట్లు వేయడం, మంచినీటిని ప్రజలకు అందించడం వంటి మల్టీపర్పస్ పనులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారన్నారు. రోజుకు 12 గంటలు గ్రామాలలో విధులు నిర్వహిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలను అందిస్తున్నారన్నారు. రోజువారిగా చేసే పని శ్రమతో కూడుకున్నదని, మూడు నెలల నుంచి వేతనాలు ప్రభుత్వం చెల్లించకపోతే ఏమీ తిని పని చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే అందరూ వేతనాలు లేక అప్పులు చేశారన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా దసరా, బతుకమ్మ పెద్ద పండుగలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు వేతనాలు చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రస్తుతం మూడు నెలల బకాయి వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని నర్సమ్మ డిమాండ్ చేశారు.

మేనిఫెస్టో విడుదలపై బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-నార్సింగి

సీఎం కేసీఆర్ మెనిఫెస్టో విడుదల చేయడంతో మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు టపాసులు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబులు మాట్లాడుతూ కేసీఆర్ విడుదల చేసిన మెనిఫెస్టోలో రైతులకు పదివేలు ఉన్న రైతుబంధుని రూ.16 వేలు చేయడం, 55 సంవత్సరాల వయస్సు నుంచి ప్రతి రైతుకు పెన్షన్ కల్పించడం, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి 5 లక్షల భీమా, గ్యాస్ సిలిండర్ పైన 50శాతం రాయితీ, రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పించడం వంటి పథకాలు ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు జెడ్పీటీసీ బానాపురం కృష్ణారెడ్డి, ఎంపీపీ చిందం సబితా రవీందర్, వైస్ ఎంపిపి సుజాత శంకర్, పిఏసిఎస్, వార్డు సభ్యులు ఫరీద్, జమీర్, చైర్మన్ శంకర్ గౌడ్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యెన్నం లింగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అంచనూరి రాజేష్, పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నరసింహ చారి, శ్రీపతిరావు, శ్రవణ్ కుమార్, ప్రభాకర్, భూపతి, రాజశేఖర్, నవీన్, ఓంప్రకాశ్ యాదవ్, బాషా నాయక్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకోని ఏటీఎం పండగ పూట కూడా తప్పని తిప్పలు

నవతెలంగాణ-నార్సింగి

ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక లావాదేవీలు ఈ కాలంలో ఎంతో సునాయాసంగా జరుగుతున్నాయి. అర్ధ రాత్రి, అపరాత్రి డబ్బులు అవసరం ఉన్నా ఏటిఎంలలో నుంచి తీసుకోవచ్చు. కానీ ఒకప్పుడు మన డబ్బు మనం పొందడం కూడా కష్టంగా ఉండేది. బ్యాంక్ పని చేసే రోజు, పని చేసే వేళలో మాత్రమే పొందడానికి వీలు ఉండేది. అత్యవసర సమయాల్లో కూడా డబ్బులు పొందడానికి వీలు ఉండేది కాదు. ఈ ఇబ్బందులు అర్థం చేసుకున్న అప్పటి ప్రభుత్వాలు, బ్యాంక్ అధికారులు, ఈ సమస్యను అధిగమించ డానికి ఎప్పుడు అవసరమైతే అప్పుడు తీసుకునే వీలు కలిగించే ఏటిఎంలను ప్రవేశ పెట్టింది. భారత దేశంలో 1987 లో తొలి ఏటిఎం మెషీన్‌ను ముంబైలోని హెచ్ఎస్బీసీ బ్యాంక్ వారు ఏర్పాటు చేశారు. అనంతరం పది సంవత్సర కాలంలోనే దేశ వ్యాప్తంగా దాదాపు 1500 ఏటిఎంలు ఏర్పాటయ్యాయి. 2022 లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా 2.49 లక్షలు ఏటిఎం లు దేశ ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. అంటే ఇన్ని సంవత్సరాలలో ఏటిఎంలకు పెరిగిన ఆదరణ అర్థం చేసుకోవచ్చు. ఏటీఎం అంటే అసలు అర్థం "ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్", కానీ వాడుకలో మాత్రం "ఎనీ టైం మనీ", అంటే "ఏ సమయంలో అయినా డబ్బులు" అని అర్థం.

సెలవు రోజుల్లో ఏటీఎంకు తాళం

2023 సంవత్సరంలో మండల కేంద్రంలో ఏటీఎం ఏర్పాటైనా కూడా దురదృష్టవశాత్తు నార్సింగి ప్రజలకు డబ్బులు పొందాలంటే 1987కి ముందు ఉన్న పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కారణం, ఇక్కడ ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఏకైక ఏటీఎం బ్యాంక్ వేళల్లో తప్ప పని చేయదు, బ్యాంకు సమయం తరువాత, బ్యాంక్ సెలవు ఉన్న రోజులలో, తాళం వేసి మూసి వేస్తూ ఉంటారు. జాతీయ రహదారి 44పై అటు హైదరాబాద్ వైపు నార్సింగి నుంచి మాసాయిపేట 16 కిలోమీటర్ల వరకు, ఇటు నిజామాబాద్ వైపు కామారెడ్డి 35 కిలోమీటర్ల వరకు జాతీయ రహదారిపై నార్సింగి పట్టణ ఏటీఎం మాత్రమే ఉంది.



బైపాస్ రోడ్డుపై ఇటు చేగుంట, అటు రామాయంపేట రెండు దాదాపు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. రహదారిపై ప్రయాణం చేసే వారికి, నార్సింగి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అనువుగా ఉండేటట్టు ఏటీఎం ఏర్పాటు చేయడంతో అందరూ సంతోషించారు. కానీ వారి ఆశలన్నీ అడియాశలు చేస్తూ బ్యాంక్ సిబ్బంది ఉన్న ఏకైక ఏటీఎం కు కూడా తాళం వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పండగ సీజన్లో డబ్బు అవసరం అందరికీ ఉంటుందని, పండుగల పూట కూడా ఇబ్బందులు తప్పడం లేదని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రత్యక్షంగా, పత్రికా ముఖంగా ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా తమ గోడు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఆన్లైన్ లావాదేవీలు అన్ని వేళలా, అందరికీ సాధ్యం కావని, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇకనైనా స్పందించి ఏటీఎం అన్ని వేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఖాళీ కడుపుతో వెళ్లాల్సిందే..

తాను హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు లోడు తీసుకుని వెళ్తూ ఉంటాను. నిజామాబాద్ వెళ్తూ నార్సింగిలో ఏటీఎంలో డబ్బులు తీసుకోవచ్చని ఇక్కడ వాహనం ఆపాను. తీరా ఇక్కడ చూస్తే ఏటీఎంకు తాళం వేసి ఉంది. నార్సింగిలో డాబాలు ఉన్నాయని, ఇక్కడ అన్నం తినడానికి డబ్బులు తీసుకుందామని ఆగాను. ఇక ఖాళీ కడుపుతో కామారెడ్డి వరకు ప్రయాణం తప్పదు. ఏటీఎంకు తాళం వేసి ఉండడం విస్మయాన్ని కలిగిస్తున్నది.



నాగరాజు, లారీ డ్రైవర్, నిజామాబాద్

ఏటీఎం ఎల్లవేళలా ఉండేలా చూడాలి

జాతీయ రహదారిపై ఉన్న నార్సింగి మండల కేంద్రంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఏటీఎం బ్యాంక్ వేళలలో తప్ప తాళం వేసి ఉంచుతున్నారు. నార్సింగిలో ఈ ఒక్క ఏటీఎం మాత్రమే ఉంది. డబ్బులు అవసరం ఉంటే 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఏటీఎం ఉండి కూడా ప్రయోజనం లేకుండా తాళం వేయడం దుర్మార్గం. పండగ సీజన్లో కూడా ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు సమంజసం. నాయకులు, సంబంధిత అధికారులు తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఏటీఎం ఎల్లవేళలా తెరిచి ఉండేటట్టు చర్యలు తీసుకోవాలి.



రమంతాపురం అరవింద్ గౌడ్, వ్యాపారస్తుడు, నార్సింగి.

నాడు అనుమతులు.. నేడు నోటీసులు

- తప్పును కప్పిపుచ్చుకునేందుకే..!
- నిర్మాణం లేని వాటికి గతంలో ఇంటి నెంబర్లు జారీ
- అనుమతులు లేని నిర్మాణాలకు ఎట్టకేలకు నోటీసులు
- 'నవతెలంగాణ' కథనానికి స్పందించిన అధికారులు





నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని ఎనగండ్ల గ్రామ శివారు దుంపలకుంట చౌరస్తాలోని సర్వేనెంబర్ 330లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై ఎట్టకేలకు అధికారులు స్పందించారు. దీంతో అలర్ట్ అయిన పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ ఆదివారం దుంపలకుంట చౌరస్తాలోని ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా ఇళ్లు నిర్మించిన వారికి అనుమతులు తీసుకోవాలని నోటీసులు జారీ చేశారు. కాగా దాదాపు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇండ్లకు ఇప్పుడు నిర్మిస్తున్న ఇండ్లతో పాటు నోటీసులు ఇవ్వడం ఏంటని కొందరు ప్రశ్నించగా జీవో నెంబర్ 58, 59 ప్రకారం అనుమతులు తీసుకోవాలని అందుకోసం నోటీసులు ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఇదిలా ఉండగా ఖాళీ స్థలాలకు సైతం గతంలో ఇదే పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఇంటి నిర్మాణం కోసం అనుమతులతోపాటు ఇంటి నెంబర్లు సైతం జారీ చేశారు. ఈ తతంగం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో చేసేదేమీ లేక ఈ అనుమతులు తానివ్వలేదని చెప్పుకొచ్చారు. దీంతో కొందరు ఆశ్చర్యానికి గురయ్యారు. అలాగే ఎన్నోఏళ్లుగా నివాసముంటున్న వారికి సైతం ఇప్పుడు అనుమతులు తీసుకోవాలని నోటిసులలో పేర్కొనడం గమనార్హం. ప్రధాన రహదారిని ఆనుకుని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 330లో సుమారుగా 400 ఎకరాల విస్తీర్ణం ఉంది. సాగు చేసుకుని జీవనాధారంగా సుమారుగా 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిరుపేద కుటుంబాలైనా గిరిజనులు, దళితులతో పాటు బలహీనవర్గాలకు చెందినవారికి పట్టాలు పంపిణీ చేసింది. అప్పట్లో ఓ రాజకీయ నాయకుడు తన భూమిని నివాస యోగ్య భవనాల నిర్మాణానికి 40 గజాల చొప్పున ఇంటి పట్టాలు తయారుచేసి కొంతమందికి అమ్మకాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి మరి.

బడుగు బలహీన వర్గాలను ఆదుకున్నది టీడీపీయే

- తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమ్మేళనం
- బహుజనుల ఐక్యత కొనసాగాలి
- టీడీపీ నర్సాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి హనుమంతు వెంకటరమణ



నవతెలంగాణ-వెల్దుర్తి

బడుగు బలహీన వర్గాలను ఆదుకున్నది తెలుగుదేశం పార్టీ అని టీడీపీ నర్సాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి హనుమంత వెంకటరమణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుట్టు రాజు, మెదక్ పార్లమెంటు సభ్యుడు నారాయణ, టీడీపీ మద్దతుదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వ ఆయాంలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి బీసీలకు రాజ్యాధికారం దక్కింది ఆనాడే అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఎన్నికైన ప్రభుత్వాలు ప్రతి ఒక్క పార్టీ బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని రాజ్యాధికారం దక్కకుండా చేశారన్నారు. ఓట్లు బడుగు బలహీన వర్గాల వారివైతే రాజ్యాధికారం అగ్రవర్ణాలు ఏలడం ఎంతవరకు సమంజమన్నారు. టీడీపీ హయాంలో బీసీలకు పెద్దపీట వేసి చట్టసభలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలను మంత్రి పదవులను కట్టబెట్టింది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని గుర్తు చేశారు. మళ్లీ బీసీల రాజ్యాధికారం కోసమే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు క్యాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తనను నరసాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించనున్నారు. నర్సాపూర్లో తిరిగి టీడీపీకి పూర్వ వైభవం తేవడానికి కృ షి చేస్తాననన్నారు. అందరి సహకారంతో బీసీ వర్గానికి చెందిన మన ఓట్లను మనం వేసుకొని గెలుపొంది బీసీలను అగ్రస్థానంలో నిలుపుదామన్నారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొనడంతో నియోజకవర్గం బాధ్యులు రాష్ట్ర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుట్టు రాజు, పార్లమెంటరీ ఆర్గనైజేషన్ సెక్రటరీ మల్లేశం మెదక్ పార్లమెంటరీ సభ్యుడు నారాయణ, వివిధ మండలాల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం మెచ్చిన బిఆర్ఎస్ మేనిఫెస్టో



- ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అమలు జరుగుతుందని హవేలి ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.

ఆదివారం సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ మేనిఫెస్టో ఎన్నికల్లో పెట్టారని హవేలీఘనపూర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి మాణిక్య రెడ్డి కలిసి సర్పంచులు, ఎంపీటీసీలు తో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అన్ని పార్టీల మేనిఫెస్టోలో చిత్తు చేస్తూ బి ఆర్ఎస్ మేనిఫెస్టో సీఎం కేసీఆర్ విడుదల చేయడం పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే విధంగా సంతోషం ఉందన్నారు. దివ్యాంగులకు పెన్షన్ పెంచడం, అనాథలకు రైతులకు పేద మధ్యతరగతి వర్గాలకు పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలతో పాటు నిరంతరంగా ప్రభుత్వం అందించడానికి మేనిఫెస్టో ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందించడంలో ముందుంటుందని అందుకు సీఎం కేసీఆర్ మేనిఫెస్టో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, సర్పంచులు మంద శ్రీ హరి, యామి రెడ్డ, కిషన్, సరితా సాయి గౌడ్, రేణుక రమేష్, లక్ష్మీనారాయణ, లింగం,యశోద రంజా నాయక్, ఎంపిటిసిలు జ్యోతి సిద్ధి రెడ్డి, రాజయ్య స్వప్న దుర్గారావు, నాయకులు రామచంద్ర రెడ్డి, మేకల సాయిలు, ఏసు రెడ్డి, నరేందర్ రెడ్డి బిక్షపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మేనిపెస్టోతో ప్రతిపక్షాలలో గుబులు



- బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-చేగుంట

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆదివారం బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు. మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి మాట్లాడుతూ మాటల్లో కాదు,చేతల్లో హామీలను నెరవేర్చే సీఎం కేసీఆర్‌కే మూడోసారి ప్రజలు పట్టం కట్టడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచే విధంగా మేనిపెస్టో ను ప్రకటించారన్నారు. కేసీఆర్ బీమా పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న 93 లక్షల మందికి 5లక్షల బీమా, అలాగే రేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం అందిస్తామన్నారన్నారు. దశల వారీగా ఆసరా పింఛన్ ను రూ.5 వేల వరకు, వికలాంగుల పింఛన్ రూ. 6 వేల వరకు పెంచడం జరుగుతుందన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నిరుపేద మహిళలకు నెలకు రూ.3000 సహాయం, రైతులకు పెట్టుబడి సహాయం కింద దశల వారీగా ఏడాదికి ఎకరానికి రూ 16000, సహాయం, దశల వారీగా రూ 400కే వంట గ్యాస్ సిలిండర్ సౌకర్యం, ఆరోగ్య శ్రీని రూ 5లక్షల నుంచి రూ 15లక్షలకు పెంచారన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మేనిపెస్టో ప్రకటించడంతో పాటు దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి బీ ఫామ్ అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, నాయకులు పట్నం తనీషా, సోమ సత్యనారాయణ, హాలియా నాయక్, రాజేష్, గుట్టల నరేష్, పాల్గొన్నారు.

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి సహకరించని మంత్రి

- బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలోకి చేరికలు
- ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవతెలంగాణ-చేగుంట

గతంలో దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి సహకరించమని అడిగితే మాట దాటవేశాడని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. చేగుంట మండల కేంద్రం గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో తాడెం వెంగళరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రఘునందన్ రావు హాజరైనారు. చేగుంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పార్టీకి రాజీనామా చేసి ఆదివారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆధ్వర్యంలో బీజేపీలో సుమారు వెయ్యి మంది కార్యకర్తలు అన్ని గ్రామాల నుంచి వచ్చి రఘునందన్ రావు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ గతంలో చేగుంట మండల పరిషత్, తహసిల్దార్ కార్యాలయల ప్రారంభోత్సవానికి మంత్రి హరీష్ రావు వచ్చారని, మంత్రిని దుబ్బాక నియోజకవర్గానికి, అలాగే మెదక్ రోడ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి కోసం నిధులు అడిగితే మాట దాటవేసి, మహిళల ఆరోగ్యాలు, ప్రసవాలు కేసీఆర్ కిట్టు గురించి మాట్లాడి, అభివృద్ధి విషయం పక్కన పెట్టారన్నారు. బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం 33% రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టారని, మోడీ పాలనలో ఎస్సీలకు , బీసీలకు, మైనార్టీలకు, మంత్రి పదవులు ఇచ్చిన చరిత్ర బీజేపీకి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తేనే యాదవులకు గొర్రెలు ఉన్నాయా అంతకు ముందుకు లేవా అని ఎద్దేవా చేశారు. బతుకమ్మ పండగ ఇంతకుముందు ఆడపడుచులకు లేదా కవితమ్మ తెస్తేనే బతుకమ్మ పండుగనా అన్నారు. దళిత బంధు, బీసీ బందు, చేగుంట మండల కేంద్రంలో ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. కేసీఆర్ పాలనలో కులాలను పెంచి పోషిస్తున్నాడు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ గ్రామాలలో ఏరులై పారుతుందన్నారు. సోషల్ మీడియాలో తమను కించపరిచినట్టు మాట్లాడేలా బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల వారిని ముఖ్యమంత్రి చేస్తామని, జై తెలంగాణ అని కొట్లాడిన మహిళలకు ముఖ్యమంత్రి పదవి కూడా ఇవ్వలేదన్నారు. ఓట్లు మాయి సీట్లు మీయి, ఈసారి దుబ్బాక ఉప ఎన్నికల్లో నాలుగు రెట్ల మెజారిటీ ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. తాడెం వెంగళరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని కృషి చేశానని, తనకు అరుదైన గౌరవం దక్కలేదని, ఆ పార్టీ నుంచి వెళ్లిపోయే వారికి సన్మానం చేసి హారతి ఇచ్చి పంపుతామని మాట్లాడిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇప్పుడు శాలువా హారతి ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూపాల్, మాజీ మండల అధ్యక్షుడు పాండు, మాజీ సర్పంచులు





బాలచందర్ రఘువీర్రావ్ నాగభూషణం రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్, నాయకులు జ్ఞానేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజగౌడ్, చందాయిపేట మాజీ సర్పంచ్ పబ్బ నాగరాణి నాగేష్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోలో దళితుల ఊసే లేదు



- దళితులను మోసం చేస్తున్న కేసీఆర్
- రాంసాగర్ సర్పంచ్ రవీందర్

నవతెలంగాణ-కొమురవెల్లి

బీఆర్ఎస్ మేనిఫెస్టోలో దళితుల ఊసే లేదని దళితులను మరోసారి కేసీఆర్ మోసం చేశాడని సీపీఐ(ఎం) పార్టీ నాయకులు రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్ అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో పై స్పందించారు. కెసిఆర్ మాటలకు విలువ లేకుండా పోతుందని దళిత ముఖ్యమంత్రిని చేస్తాననీ మాట తప్పాడన్నారు . దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని గద్దెనెక్కి దళిత కుటుంబాలను మోసం చేశాడని తీవ్రంగా ధ్వజమెత్తారు. దళిత బంధు పథకం ఊరికి ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా, మరో మోసపూరిత కొత్త మేనిఫెస్టోను విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగుల నిండా ముంచిన కేసీఆర్ కు మరోసారి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఓటమి భయంతోనే అమలు కానీ హామీలన్నీ ఇచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా యాదవ సంఘం

నవతెలంగాణ-దుబ్బాక



కేసీఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గొల్ల, కురుమల బతుకులు మారాయని ఆయన సారథ్యం వహిస్తున్న బీఆర్ఎస్‌కు మద్దతుగా గొల్ల, కురుమ యాదవ సంఘం ఉంటుందని యాదవుల సంఘం దుబ్బాక మండలాధ్యక్షుడు గొల్ల రాజేశ్వర్ అన్నారు. ఆదివారం దుబ్బాక మండల పరిధిలోని పోతారంలో గల ఎంపీ నివాసంలో వారు సమావేశమయ్యారు. ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి తమ సంఘం తరఫున మద్దతు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అండగా ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. గొల్ల, కురుమ నేతలు చిర్ర తిరుపతి, బట్టు ఎల్లం, సిద్దినబోయిన శ్రీనివాస్ యాదవ్, గోపాల్ యాదవ్, బాల్తె వెంకటేశం పాల్గొన్నారు.

అధికార బీఆర్ఎస్‌లో తిరుగుబాటు

- మంత్రి వల్లనే మాకు అన్యాయం జరిగింది
- అదిస్టానం స్పందించకుంటే రాజీనామాకు సిద్ధం
- బీఆర్ఎస్ సీనియర్ నాయకుల హెచ్చరిక

నవతెలంగాణ-కొండపాక

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో పని చేస్తూ ప్రజా నాయకులుగా ఉన్నప్పటికీ స్థానిక నాయకులు మాపై తప్పుడు సమాచారం అధిష్టానానికి నివేదిస్తూ మమ్ములను పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపించారు మంత్రి హరీష్ రావు మా సమస్యలను ఏనాడు పరిష్కరించలేదని సీఎం నియోజకవర్గంలో ఉన్నప్పటికీ కొండపాక మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని స్థానికంగా ఉన్న నాయకులే మంత్రికి కల్పించి చెప్పడం వల్ల సీనియర్ నాయకులకు అవమానం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతున్న పట్టించుకున్న నాయకుడు కరువయ్యారన్నారు. ఆదివారం దుద్దెడ శివారులో ఎల్లమ్మ ఆలయం వద్ద బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు సమావేశం ఏర్పాటు చేసి గోడు వెల్లబోశారు. గ్రామాలలో కొంతమంది నాయకులతో మండల నాయకులు కుమ్మకై వారి అనుయాయులకే దళిత బంధు. గృహలక్ష్మి .బీసీ బందు ఇచ్చారన్నారు .మా గ్రామాలు అభివృద్ధి చెందుతలేవని ప్రశ్నిస్తే జైల్లో వేయించారని అంకిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ కి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న బూరుగు పల్లి ప్రతాపరెడ్డి తన అనుచరులకు మాత్రమే పనిచేస్తూ సీనియర్లమైన మమ్ములను పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. కెసిఆర్ పై పోటీ చేసి కేసీఆర్ ఓటమికి ప్రయత్నించిన ప్రతాపరెడ్డికి పార్టీ బాధ్యతలు అప్పజెప్పితే మాపై కక్ష కట్టారన్నారు. కొండపాక మండలంలో ఉన్న కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎవరికి చెప్పు కావాలో తెలియడం లేదు అన్నారు. ఆపదలో ఉన్న వారిని సైతం ఆదుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి హరీష్ రావు దగ్గరికి వెళ్తే పనులు కావడం లేదన్నారు. అన్ని రంగాలలో కొండపాక మండలం వెనుకబడిపోయిందని మాకు అభివృద్ధి పనులు కావాలంటే ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నామని మాకు అన్యాయం జరుగుతుందని





ఆరోపించారు. మాకు ఆపద సంభవిస్తే పలకరించిన నాధుడే లేడని మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు దోమల ఎల్లం ఆవేదన వ్యక్తం చేశాడు ఐదు రోజుల్లో అధిష్టానం నుంచి స్పష్టమైన హామీ రాకుంటే మూకుమ్మడిగా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామాల ప్రజలతో పాటు గ్రామ కమిటీ అధ్యక్షులు పిఎసిఎస్ డైరెక్టర్లు వ బూర్గుల సురేందర్రావు మాజీ సర్పంచ్ పెద్దింకుల శ్రీనివాస్ సుమారు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

తీగుల్ చెరువు మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

- సీఐటీయూ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కొండపాక



జగదేవ్‌పూర్ మండల్ తీగుల్ గ్రామంలో 14వ తేదీన చెరువు కట్ట మెట్లు శుభ్రం చేయబోయి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మరణించిన కర్ర మొల్ల బాబు గిరిపల్లి భారతి ఎల్ల యాదవ మృతదేహాలకు సిఐటియు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మికుల అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఆర్థిక సహాయం కింద 20 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని వారి పిల్లలకు ఉన్నతమైన చదువులు చదివించాలని దళిత బంధు స్కీం కింద దళిత బంధు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇతర సౌకర్యాలను కల్పించి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నరసయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బర్మా కొమురయ్య తునికి మహేష్ జిల్లా నాయకులు జాలిగామా ప్రభాకర్ అరుట్ల నర్సింలు లక్ష్మణ్ శ్రీధర్ ఆంజనేయులు యాదగిరి మల్లేశం వివిధ మండలాల కార్మికులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఎంపికలు సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసి స్విమ్మింగ్‌పూల్‌లో నిర్వహించనున్నట్లు సిద్దిపేట జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండి ప్రవీణ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ క్రీడలో పాల్గొనే మాస్టర్స్ సిమ్మింగ్ క్రీడాకారులు 25 సంవత్సరాల నుంచి 95 సంవత్సరాల వరకు పురుషులు, మహిళలు పాల్గొనవచ్చునని తెలియజేశారు. ఎంపికైన వారిలో కర్ణాటక రాష్ట్రంలో త్వరలో జరిగే జాతీయస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారన్నారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు 9989465420, 9440978700 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆర్టీసీకి అధిక ఆదాయం



- హుస్నాబాద్ డీఎం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

దసర, దీపావళి, క్రిస్టమస్, సంక్రాంతిలకు ఆర్టీసీకి అధిక ఆదాయాన్ని సమకూర్చేలా పనిచేయాలని హుస్నాబాద్ డిఎం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఎండి సజ్జనార్ కొత్తగా తీసుకువచ్చిన గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 15 నుంచి వచ్చే సంవత్సరం జనవరి 22 తేది వరకు అధిక ఆదాయాన్ని సమకూర్చేలా గ్రాండ్ ఛాలెంజ్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కండక్టర్‌లు, డ్రైవర్లు, మెకానికులు పాల్గొన్నారు.

గవ్వ వంశీధర్ రెడ్డి హౌజ్ అరెస్ట్

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గవ్వ వంశీధర్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఉన్న నేపథ్యంలో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సభలో అభివృద్ధి గురించి ప్రశ్నిస్తామని, బహిరంగ సభని అడ్డుకుంటామని పోలీసులు అరెస్టు చేయడం హేయమైనచర్య అన్నారు. అక్రమ అరెస్టులతో, ప్రజాఉద్యమాలని ఆపలేరని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి



- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలం కాన్గల్ గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రవేశ పెట్టనున్న ఆరు గ్యారెంటీల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి నరేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు బశీరొద్దీన్, ఫిషర్మేసన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిట్ల సత్తయ్య, యూత్ అధ్యక్షుడు ముడికె స్వామి, సోమగారి కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, అంజిరెడ్డి, బిక్షపతి, నర్సింలు, స్వామి గౌడ్, షఫీ, మల్లయ్య, తిరుపతి రెడ్డి, రాజేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మహేష్, నగేష్, అక్బర్, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, మల్లేశం, బాపురెడ్డి, సత్యంచారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి మూడు నెలల నుండి వేతనాలు చెల్లించకపోతే ఏవిధంగా కుటుంబ పోషణ జరుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో పారిశుద్ధ పనులు నిర్వహించడం, వీధి లైట్లు వేయడం, మంచినీటిని ప్రజలకు అందించడం వంటి మల్టీపర్పస్ పనులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామన్నారు. రోజుకు 12 గంటలు గ్రామాలలో విధులు నిర్వహిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోతే మేము ఏమీ తిని పని చేయాలని ప్రశ్నించారు. ఇప్పటికే అందరూ వేతనాలు లేక అప్పులు చేశారన్నారు. బతుకమ్మ, దసరా పెద్ద పండుగలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు వేతనాలు చెల్లించకపోవడం ప్రభుత్వం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. మూడు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించని యెడల మరో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మేనిఫెస్టో పట్ల బీఆర్ఎస్ సంబరాలు



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం సంబరాలు చేసుకున్నారు. మేనిఫెస్టో విడుదల చేయగానే ప్రధాన కూడళ్లలో బాణాసంచాలు పేల్చి, స్వీట్స్ పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నిండాలంటే డీలర్లు చల్లగా ఉండాలే

- గజ్వేల్ నియోజకవర్గం రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రేషన్ షాప్‌ల ద్వారా నిరుపేదల కడుపున నింపేది రేషన్ డీలర్లకె సాధ్యమని రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రేషన్ డీలర్ల నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం రేషన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ అజీజ్, చెక్కల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక సేవలో ముందు వరుసలో ఉన్నది రేషన్ డీలర్లు మాత్రమేనన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టేది సీఎం కేసీఆర్ ఐతే వారి చేతికి అందించేది రేషన్ డీలర్లు అన్నారు. గతంలో రూ. 70 ఉన్న కమిషన్ ను రూ.140 చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఐదేళ్లు సీఎం కేసీఆర్ పరిపాలనలో ఉంటే రాష్ట్రాన్ని ఇంటర్నేషనల్ స్థాయిలో గుర్తింపు తెస్తారన్నారు. రేషన్ డీలర్ గౌరవంగా బతికేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేశారని రాబోయే రోజుల్లో రేషన్ డీలర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గం నుంచి రేషన్ డీలర్ ఈసారి ఎన్నికల్లో సీఎం కేసీఆర్ లక్ష మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్టారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, బీఆర్ ఎస్ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఏల వెంకటేశం, పాల రమేష్ రేషన్ డీలర్ల డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్, ప్రధాన కార్యదర్శి చెక్కల రమేష్ ముదిరాజ్, కోశాధికారి వజీర్ ఖాన్, మండల అధ్యక్షులు ములుగు చంద్రం, వర్గల్ నర్సింలు, మార్కుక్ బాల్ రసయ్య ముదిరాజ్, రాయపోల్ నర్సింలు, మండల కార్యదర్శిలు గాండ్ల అన్నపూర్ణ నర్సింలు, షరీఫ్, పాషా, రాజు, కుమారస్వామి, విరేశం, నందకిశోర్, బలరాం, దయాకర్, సత్యం, వైకుంఠం, మురళి, లక్ష్మణ్, తిరుపతమ్మ, భాగ్యలక్ష్మి, రమాదేవి, లావణ్య, గజ్వేల్ నియోజకవర్గం రేషన్ డీలర్లు సుమారు 100 మంది పాల్గొన్నారు.

పార్టీ సీనియర్లపై అధిష్టానం చిన్నచూపు

నవతెలంగాణ-గజ్వేల్



2001 నుంచి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేశామని, 2014 నుంచి 2023 వరకు ప్రభుత్వ పనితీరును, పార్టీ పనితీరును ప్రజలకు వివరించామని అయినా మాపై పార్టీ అధిష్టానం చిన్నచూపు చూస్తుందని మమ్ములను పట్టించుకోవడంలేదని సీనియర్లు అగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ గజ్వేల్ మండలం రిమ్మనగూడ సమీపంలో ఓ వ్యవసాయ క్షేత్రంలో గెట్ టుగెదర్ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావులపై అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి రెండు సార్లు గెలుపుకు తనవంతు కృషి చేయడమే కాకుండా తెలంగాణ ఉద్యమంలో పార్టీలకు అతీతంగా పాల్గొన్నామని గుర్తు చేశారు. గజ్వేల్ అభివృద్ధికి తెలంగాణ ఉద్యమంలో ఎంతో కృషి చేశామని తమను అధికార పార్టీ నిర్లక్ష్యం చేయడంతో మనస్థాపానికి గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం పనిచేసే నాయకులకు పార్టీలో ప్రాధాన్యత లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసే వారిని గుర్తించకపోవడం వల్ల తీవ్ర నష్టం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈనెల 18న మరోసారి సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొల్లూరు సర్పంచ్ మల్లంరాజు, మాజీ జెడ్పిటిసిలు యాదగౌడ్, జెట్టి సులోచన సురేష్ గౌడ్, సింగం సత్తయ్య, మాజీ ఎంపీపీలు పి నరసింహారెడ్డి, అహల్య వెంకటరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకులపల్లి రామ్ రెడ్డి సర్పంచులు రామచంద్ర రెడ్డి రాములు ప్రభాకర్‌లతోపాటు వివిధ మండలాలకు చెందిన సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సకల జనుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

నవతెలంగాణ-దుబ్బాక



సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నాడని, రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారే వరుసగా మూడోసారి అధికారం చేపట్టబోతుందని కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఇల్లందుల శ్రీనివాస్, బత్తుల స్వామి, కో-ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేట్టుగా ఉందన్నారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి బి-ఫాం అందజేసిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదుట బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునందన్ రావు ఇచ్చిన హామీలేవి నేటికి అమలు చేయలేదని, కనీసం రూ.50 వేల ప్రొసీడింగ్ కాపీ తెచ్చిన దాఖలాల్లేవని విమర్శించారు. తమ ఎంపీ తెచ్చిన పనుల్ని ప్రారంభించేందుకు ఎమ్మెల్యే రఘునందన్ రావు జేబులో కత్తెర కారులో కొబ్బరికాయ పెట్టుకొని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈసారి దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండాయేనని, కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, నాయకులు గన్నె భూమిరెడ్డి, పల్లె రామస్వామి గౌడ్, నందాల శ్రీకాంత్, బండి రాజు, తుమ్మ శేఖర్, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, వంగ బాల్ రెడ్డి, హార్డ్ వర్కర్ పండు, మహేష్, శేఖర్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

కవ్వంపల్లి ఖరారుపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం

- బాణసంచాలు కాల్చి సంబురాలు



నవతెలంగాణ-బెజ్జంకి

మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసన సభ అభ్యర్థిగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఖరారు చేయడంపై మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. అదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బాణ సంచాలు కాల్చి సంబురాలు జరిపారు. మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన పలువురు యువకులు కేకేసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మెట్ట నాగారాజు అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి, పలువురు నాయకులతో కలిసి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయం వద్ద పార్టీలో యువకులను కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒగ్గు దామోదర్,రత్నాకర్ రెడ్డి, మల్లేశం, శ్రీకాంత్, శంకర్, సంతోష్, ప్రవీన్, కుమార్, ఉపేందర్, మెట్ట నాగారాజు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం


నవతెలంగాణ-దుబ్బాక



కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ మరణించిన దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 9వ వార్డుకు చెందిన తుపాకి గురవయ్య కుటుంబ సభ్యులను వార్డ్ కౌన్సిలర్ బత్తుల స్వామి ఆదివారం పరామర్శించారు. గురువయ్యది పేద కుటుంబమని వారి కుటుంబానికి అండగా తానుంటానన్నారు. తక్షణ సాయంగా రూ.2500 అందజేశారు. నాయకులు మల్లేశం, వార్డు ప్రజలు ఉన్నారు

గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్





గత మూడు నెలలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఉత్కంఠన అభ్యర్థుల ప్రకటన ఆదివారం మొదటి కాంగ్రెస్ లిస్టును ప్రకటించడంతో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేరును ప్రథమ లిస్టులో రావడంతో కార్యకర్తల్లో నాయకుల్లో సంతోషానికి అవధులు లేవని చెప్పాలి. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో జనరల్‌గా మారడంతో అప్పటివరకు మెదక్ డీసీసీబీ చైర్మన్‌గా పనిచేసిన తూముకుంట నర్సారెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టిలో చురుకైన కార్యకర్తగా నాయకులుగా గుర్తింపు పొందారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుండి మరోసారి తూముకుంట నర్సారెడ్డికి అవకాశం దక్కింది. ప్రస్తుతమైన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించిన జస్వంత్ రెడ్డి, బండారు శ్రీకాంత్ రావు నిరాశకు గురయ్యారు. నర్సారెడ్డికి పార్టీ టికెట్ రావడంతో అందరూ కలిసి పని చేయాలని పార్టీ అధిష్టానం సూచించింది. గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించినట్లు గజ్వేల్ నుండి నేనే గెలుస్తానని కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని తాను అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. తన కుటుంబం కాంగ్రెస్ పార్టీని తన తండ్రి వెంకట్ రెడ్డి 20 సంవత్సరాలుగా వర్గల్ కు సర్పంచ్‌గా పనిచేశారని, తాను సర్పంచ్‌తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్‌గా పనిచేసినట్లు ఆయన గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని స్పష్టం అవుతుందని చెప్పారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గ్రామీణ, మహిళా రైతులుకు, కూలీలకు రక్షణ కల్పించాలి

- ప్రొ, రమ మేలుకోటి

నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామీణ జనాభాలో మహిళలు 50 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవనం ఇస్తున్నారని ప్రొఫెసర్ రామా మేలుకోటి అన్నారు. రైతులుగా, వ్యవసాయ కూలీలుగా, రాష్ట్ర వ్యవసాయ రంగంలో గ్రామీణ మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామములో కేరింగ్ సిటిజెన్స్ కలెక్టివ్, మరియు నేలమ్మా మహిళ రైతుల పరస్పర సహకార సంఘము ఆధ్వర్యంలో నేలమ్మా సాగుబడి వ్యవసాయ క్షేత్రం లో అంతర్జాతీయ గ్రామీణ మహిళ దినోత్సవం, ప్రపంచ ఆహర దినోత్సవం సమావేశాన్ని నిర్వహించరు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొ,రమ మేల్కొటే ఆహర భద్రత సలహాదారులు.మహిళ రైతుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి ఆశాలత, సామాజిక కార్యకర్త సిసిసి డైరెక్టర్ సజయ లు మాట్లాడుతూ.గ్రామీణ జనాభాలో మహిళలు 50 శాతం పైగా ఉన్నారు. రైతులుగా , వ్యవసాయ కూలీలుగా, పశు పోషకులుగా, మత్స్య కారులుగా, అటవీ ఉత్పత్తుల సేకరణ దారులుగా, రాష్ట్ర వ్యవసాయ రంగంలో గ్రామీణ మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆహార భద్రత చట్టం తెలంగాణ రాష్ట్ర రూల్స్ ప్రకారం ఒంటరి మహిళలకు, అంత్యోదయ కార్డులను ఇవ్వడానికి అవకాశం ఉంది . కానీ పూర్తి స్థాయిలో ప్రభుత్వం దీనిని అమలు చేయడం లేదు. రూల్స్ ప్రకారం అర్హులైన కుటుంబాలకు అంత్యోదయ కార్డులను పంపిణీ చేయాలన్నారు. కుటుంబ సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా నెలకు 35 కిలోల బియ్యం అందించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థ , విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం , అంగన్ వాడీ పథకాల కోసం అవసరమైన ఆహార పంటలను, కూరగాయలు ,పండ్లు, పాలు , గుడ్లు లాంటి ముడి ఉత్పత్తులను స్థానిక రైతు సహకార ఎఫ్ పి ఓ సంఘాల నుంచి సేకరించాలన్నారు. ఈ నేపథ్యంలో మద్యాన్ని నిషేధించుకునే అధికారం గ్రామ పంచాయితీలకు ఇస్తూ, హర్యానా తరహాలో చట్టం చేయాలి. తక్షణమే మద్య నియంత్రణకు వీలుగా అన్ని బెల్ట్ షాపులను రద్దు చేయాలి.అని అన్నారు.ఈ కార్యక్రమంలో కేరింగ్ సిటిజెన్స్ కలెక్టివ్ జిల్లా కో ఆర్డినేటర్ అందె ప్రవీణ్,నే లమ్మా సంఘము అధ్యక్షురాలు బాలమని, శ్వేతా,సుజాత, జానకి యదవ్వ, రత్నవ్వ,సాయమ్మా, మల్లమ్మ,అంజమ్మ ,దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలకు శ్రీకారం

- శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామీజీ ప్రత్యేక పూజలు
- అంకురార్పణ చేసిన వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖర్ శర్మ సిద్ధాంతి

నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఆదివారం శరన్నవరాత్ర మహోత్సవాలకు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ విద్యాధరి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ, చండీ హెూమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కాగా శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామీజీ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మొదటగా వేద పండితుల మంత్రోశ్చరణలు, భక్తజనుల జయజయ ధ్వనుల మధ్య గణపతి పూజ, పుణ్యహావాచనము, మహాభిషేకం, దేవీ నవరాత్రుల కలశస్థాపన, చతుష్షష్టుపచార పూజ, సప్తశతి పారాయణం, మూలమంత్ర హెూమం, అగ్ని ప్రతిష్ట తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కాగా శరన్నవరాత్ర మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు. ఈ పర్వదినాల మొదటి రోజైన ఆదివారం అమ్మవారు బాలత్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడా స్పెషల్ ఆఫీసర్ ముత్యంరెడ్డి , సర్పంచ్ గోపాల్ రెడ్డి, మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు జీవనానికి సోపానాలు

- జిల్లాధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి



కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజలందరి జీవనానికి సోపానాలుగా నిలుస్తాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణను భారీ మేజారీటీతో గెలిపించాలని జిల్లాధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. అదివారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాజశేఖర్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండలాధికార ప్రతినిధి జనగాం శంకర్, గ్రామాధ్యక్షుడు అమరెందర్ రెడ్డి, నాయకులు వెంకటచారి, బుర్రతిరుపతిగౌడ్, రాజేశం, బ్రహ్మచారి,పిట్టల అరుణ్, కనకయ్య, రవి, నర్సయ్య, అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేనిఫెస్టో పట్ల బీఆర్ఎస్ శ్రేణుల హర్షం



నవతెలంగాణ-చేర్యాల: బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ఆదివారం ప్రగతి భవన్ లో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడంతోపాటు బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ప్రకటించి బీ ఫామ్ ఇవ్వడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి,వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ సుంకరి మల్లేశం, పుర్మ వెంకట్ రెడ్డి,పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్ గౌడ్, యాట కనకమ్మ, నాలుగు మండలాల యూత్ అధ్యక్షుడు శివ గారి అంజయ్య, బుర గోని తిరుపతి గౌడ్, నాలుగు మండలాల మైనార్టీ సెల్ అధ్యక్షుడు బి రెడ్డి ఇన్నారెడ్డి, యూత్ అధ్యక్షుడు యాట బిక్షపతి, ఏర్పుల మహేష్, మంచాల కొండయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 16 అక్టోబరు 2023 | www.navatelangana.com

ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలి

యం.ఇ.ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ : కృష్ణయ్య.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆలంపూర్ నుండి హైదరాబాద్ వరకు చేపట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ను విజయవంతం చేయాలని యం.ఇ.ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్. కృష్ణయ్య ప్రజ్ఞాపూర్ లో కరపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 29 సంవత్సరాలుగా అనేక రకాలుగా ఉద్యమం చేస్తున్నాడని పేర్కొన్నారు. వర్గీకరణ సాధించుకోవడం కోసం ఈనెల 07న ఆలంపూర్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టి నవంబర్ 07న హైదరాబాద్ లో లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఈసమావేశంలో యం.ఇ.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెబర్తి యాదగిరి , యం.ఇ.ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పటిపల్లి నాగభూషణం , యం.ఇ.ఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు సల్ల శ్రీనివాస్ , ఎమ్మార్పిఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముద్రాతి కృష్ణ , యం.ఇ.ఎఫ్ రాష్ట్ర మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి స్వాగత యాత్ర

నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని దుద్దెడ గ్రామ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. నవరాత్రులలో తొలిరోజైనా ఆదివారం దుర్గాదేవి విగ్రహాన్ని స్థానిక స్వయంభు శంభూ దేవాలయం నుంచి ఘనంగా స్వాగత యాత్రతో మండపం వద్దకు తీసుకువచ్చి ప్రతిష్టించారు. గ్రామానికి చెందిన మహిళలు మంగళ హారతులతో దుర్గాదేవి కి స్వాగతం పలికారు. బాణా సంచాలు కాలుస్తూ, బ్యాండ్ చప్పుడుతో అమ్మవారినీ భారీ ఊరేగింపుతో తీసుకువచ్చారు. మధ్యప్రదేశ్‌కు చెందిన వేద పండితుడు ప్రమోద్ త్రిపాఠి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమానికి రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, కొండపాక మండల కోఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, దుద్దెడ గ్రామ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్ గౌడ్, మంగోలు గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్ చారి, సిద్దిపేట ఎస్బిఐ ఎడిబి బ్యాంక్ మేనేజర్ నర్రా సంతోష్ యాదవ్, అనంతుల నరేందర్, ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మంచాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తొలి సభ సక్సెస్





- కేసీఆర్ సభకు భారీగా తరలివచ్చిన జనం
- హుస్నాబాద్‌కు వరాల జల్లు
- సతీష్ కుమారును మెజార్టీతో గెలిపించాలి
- సీఎం కేసీఆర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సీఎం కెసిఆర్ హుస్నాబాద్ నియోజకవర్గ నుంచి ఎన్నికల ప్రచారం చేస్తే కలిసి వస్తుందని, గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో, సెంటిమెంటును కంటిన్యూ చేస్తూ మూడవసారి ఆదివారం సాయంత్రం ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. సెంటిమెంటుతో హుస్నాబాద్ నుంచి ఎన్నికల ప్రచారం చేపట్టిన తొలి బహిరంగ సభ సక్సెస్ అయింది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాల నుంచి సీఎం కేసీఆర్ బహిరంగ సభకు భారీగా జనం తరలించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎన్నికల తర్వాత ఐదు నెలల్లో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తానన్నారు. శనిగరం ప్రాజెక్టుకు గోదావరి జిల్లాల నీళ్లు తాకుతున్నాయని, శనిగరం ప్రాజెక్టు కాలువ పనులు పూర్తి చేస్తామన్నారు. కొత్తకొండ దేవాలయ దేవాలయం అద్భుతమైనదని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. సిద్దిపేట ఎల్కతుర్తి రహదారి మరమ్మత్తులు, ముల్కనూర్‌లో కొత్త బస్టాండ్, జూనియర్ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రజాసేవ కోసం పనిచేస్తున్నారని, ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

సభ హెడ్ లైన్స్...

4:40 కి కేసీఆర్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు వచ్చి దిగారు.
4:41 కేసీఆర్‌కు మంత్రి హరీష్ రావు, కెప్టెన్ లక్ష్మీకాంతరావు, కేశవరావు, దేశపతి శ్రీనివాసులు స్వాగతం పలికారు.
4: 44 కి స్టేజి పైకి కెసిఆర్ వచ్చి ప్రజలకు అభివాదం చేశారు.
4:45 నుంచి 5 :00 వరకు సతీష్ కుమార్, వినోద్ కుమార్, హరీష్ రావులు మాట్లాడారు.
5:00 కెసిఆర్ ప్రసంగం ప్రారంభించారు.
5:20 బి ఫారాన్ని సతీష్ కుమార్‌కు కేసిఆర్ అందించారు.
5:21 ప్రసంగాన్ని ముగించి కేసీఆర్ సభ దిగి వెళ్లిపోయారు.

యన్ సీ సీ బెటాలియన్ సంయుక్త శిక్షణా శిబిరం ప్రారంభం

- లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్ రావు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో యన్ సీ సీ ప్రత్యేక శిబిరంతో పాటుగా 33 తెలంగాణా బెటాలియన్ సంగారెడ్డి వారి సమక్షంలో పది రోజుల సంయుక్త శిక్షణా శిబిరం జరగనున్నట్లు క్యాంప్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్ రావు తెలిపారు. ఈ శిబిరంలో రోజూ వారీగా కేడెట్లకు వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. వాటిలో యోగా,కవాతు, ఆయుధ శిక్షణ, మ్యాప్ రీడింగ్, ఫైరింగ్, సిములేటర్ ఫైరింగ్, గెస్ట్ లెక్చర్స్, క్రీడా, సాంస్కృతిక పోటీలకు సంబంధించిన వివరాలను తెలియ జేశారు. క్యాంప్ శిక్షణా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నియమ నిబంధనలను వివరించారు. అంతే కాకుండా ఈ సంయుక్త శిక్షణా శిబిరం కన్నా రెండు రోజుల ముందు ఇదే ప్రాంగణం లో ప్రారంభమైన యన్ సీ సీ ప్రత్యేక జాతీయ శిబిరంతో పాటుగా ఈ శిబిర నిర్వహణ మన కాడేట్లఅందరికీ చక్కని అవకాశమన్నారు. ఈ శిబిరంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 550 మంది కాడెట్లు, 6 పీ ఐ స్టాఫ్, యన్ సీ సీ ఆఫీసర్లు మానయ్య, మురళీ దర్ రెడ్డి, మొహమ్మద్ మోసిం, నగేష్‌లు పాల్గొన్నట్లు తెలిపారు. ఇదే విధంగా స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు లో భాగంగా ఉదయం క్రీడా నిర్ణేతలు ప్రభు, భాను సమక్షంలో వాలీ బాల్ పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక , గోవా డైరెక్టరేట్ లలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తలపడగా పశ్చిమ బెంగాల్ గెలుపొందినట్లు క్రీడా నిర్వహుకుడు లెఫ్టినెంట్ కల్నల్ జైశ్వాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలోలెఫ్టినెంట్ భవాని, డాక్టర్ సుధాకర్, లెఫ్టినెంట్ కృష్ణప్రియ, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బీఫాం అందుకున్న నేతలు

ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ చేతుల మీదుగా అభ్యర్థులు బీఫారాలను అందుకున్నారు.









కార్మికుల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో తీగుల్ గ్రామ కార్మికులు మృతి చెందడం పట్ల కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో గల జగదేవ్ పూర్ మండల పరిధిలో తీగుల్ గ్రామంలోని పటాన్ చెరువు వద్ద మృతి చెందిన కార్మికుల మృతదేహాలను గజ్వేల్ మార్చురీలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువు శుభ్రం చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది గిరిపల్లి భారతీ, ఎల్ల యాదవ్వ, కర్రె మల్ల బాబు ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోయారన్నారు. తోటివారు గమనించి పోలీస్ అధికారులకు తెలిపారని పేర్కొన్నారు. విషయం తెలుసుకుని వెంటనే స్పందించి మృతదేహాలు వెలికి తీయగానే గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మృతదేహాలు వెంటనే ఆసుపత్రికి తరలించమన్నారు. ఆలస్యం చేయకూడదని స్వయంగా వచ్చి మాట్లాడతానని చరవాణి ద్వారా తెలిపామన్నారు. అనంతరం గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి వచ్చి అందరూ అధికారులతో కలిసి కుటుంబ సభ్యులతో మాట్లాడమన్నారు.ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఇప్పుడు ఎలాంటి హామీలు ఇవ్వలేమన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత తప్పకుండా ఆర్థికంగా, ఇల్లు లేని వారికి జాగ, అర్హత ఉంటే ఉద్యోగం కూడా కల్పిస్తామన్నారు. ఇల్లు జాగ కోసం స్థలాన్ని వెతకాలని గజ్వేల్ ఆర్డీవోకు సూచించారు. తక్షణ సాయం వెంటనే అందించాలని ఎంపీడీవోకు తెలిపారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. త్వరగా పోస్ట్ మార్టమ్ పూర్తి చేయాలని సూపరింటిండెంట్ సాయికిరణ్‌కు తెలిపారు. కలెక్టర్ వెంట గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్, ఏసిపి రమేష్ ,తదితరులు ఉన్నారు.

దుబ్బాకలో కాంగ్రెస్ బీజేపీల మధ్యనే పోటీ

- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

రాబోయే ఎన్నికలలో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీల మధ్యనే పోటీ ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ మాకు పోటీయే కాదని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో రామారం గ్రామానికి చెందిన 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ కొట్టిందని, కాంగ్రెస్ పార్టీ పెట్టిన పథకాలనే నిధులు పెంచి విడుదల చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఎన్నికల అయిపోగానే డిసెంబర్ నెలలోనే అమలు అవుతాయని, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలోని పథకాలు మళ్లీ ఎన్నికలకు మూడు నెలల ముందు అమలు చేస్తూ పూర్తిగా అమలు చేయకముందుకే ఎన్నికల కోడ్ వచ్చిందని పబ్బం గడుపుకుంటారన్నారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి చేయని అభివృద్ధి పనులు ఎన్నికల ముందే హడావిడిగా ప్రారంభోత్సవాలు చేయడం సిగ్గుచేటన్నారు. 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 50 శాతం కూడా అమలు కాలేదని అలాంటివి బీఆర్ఎస్ పార్టీకి మేనిఫెస్టో విడుదల చేయడంకానీ రాబోయే ఎన్నికలలో ఓటు అడిగిన నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, మండల అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్, మధు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో రఘునందన్ రావు గెలుపు ఖాయం

నవతెలంగాణ-రాయపోల్

రాబోయే ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి దుబ్బాక నియోజకవర్గంలో మాధవనేని రఘునందన్ రావు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బిజెపి పార్టీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి, మండల ఎన్నికల ప్రచార కార్యదర్శి భాగన్నగారి రవీందర్ రెడ్డి అన్నారు.ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గంలో మీ అనుచరులు చేసే దుర్మార్గ పనుల వలన గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే రఘునందన్ రావు నాయకత్వంలో పని చేయడానికి బీజేపీలో చేరడం జరుగుతుందన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎన్నికలలో నామినేషన్ వేసి పరువు తీసుకునే కంటే రాబోయే ఎన్నికల్లో పోటీ చేయకుండా పరువు కాపాడుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన, ఎన్ని మేనిఫెస్టోలు విడుదల చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దుబ్బాక నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలో గెలిచేది బిజెపి పార్టీ, ప్రభుత్వం ఏర్పాటు చేసేది బీజేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వెంకట గౌడ్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు స్వామి, మండల ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్, కృష్ణ గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, బూత్ అధ్యక్షులు రాజు, నాయకులు రాజు, బీరప్ప పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించడంతో సంబరాలు



నవతెలంగాణ-మద్దూరు

సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించినందుకు జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్ రెడ్డి,కి బీఫామ్ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ మద్దూరు, దూళ్మిట్ట మండల కేంద్రాలలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం, ల ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని వారన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడ లేవన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు ఖజా ఆరిఫ్, సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, జీడి కంటి సుదర్శన్, ఊట్ల రవీందర్ రెడ్డి, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, నాంపల్లి సవిత చంద్రశేఖర్, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, ముక్క కనకయ్య, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, బర్మా రాజ మల్లయ్య, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మా వెంకట్ గౌడు, కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, బిఆర్ఎస్ నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, చెట్కూరి తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

వెంకట్రావుపేటలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకట్రావుపేటలో దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్స రం అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. అలాగే (9) రోజులు అమ్మవారు వివిధ రూపాల్లో కొలువు తీరుతుందన్నారు. అమ్మవారికి తొమ్మిది రోజులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నట్టు దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలు అందరు భక్తి శ్రద్ధలతో దర్శించుకోవాలని సూచించారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

- దామరుకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్

నవతెలంగాణ-మర్కుక్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయ డంఖా మోగిస్తుందని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని దామరకుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలిసి నవతెలంగాణతో మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తుందని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని 9 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన పేద ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. నేడు ఏ ఒక్క సంక్షేమ పథకం అందడం లేదని, గొర్రెల పంపిణీ బిసి బంధు దళిత బంధు అర్హులైన పేదలకు అందడం లేదన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే టికెట్ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కేటాయించడంతో హర్షం వ్యక్తం చేశారు. నర్సారెడ్డిని పువ్వులో పెట్టి గెలిపించుకుంటామని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ గెలుపు కోసం సైనికుల వలే చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు వనంఆంజనేయులు యాదవ్, కార్యదర్శులు శంకర్, రమేష్, పరమేశ్వర్ చారి, యూత్ ప్రెసిడెంట్ శ్యాంప్రసాద్ గౌడ్,కే విజయ్, తదితరులున్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



నవతెలంగాణ-సిద్ది పేట: బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్, మల్లికార్జున్, రవీందర్, సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.NO.1238 OF 2018

Between:
M/s Bank of Baroda, Nallakunta Branch, Nallakunta, Hyderabad Rep. by its Branch Manager. ... Plaintiff
And
Mr. Gali Prabhakar Sunil Kumar & Another ....Defendants
To
1. Mr.Gali Prabhakar Sunil Kumar S/o Mr.Prabhakar, Aged about 41 years, Occ: Business, R/o. H.No.2-2-1017 Near Little Angle School, Amberpet, Hyderabad. ....Defendant No.1
2. Mr.K.C.Newton S/o Mr.Kristofor Aged about 64 years, Occ: Not known to this Plaintiff R/o. H.No. 1-3-46, Fathenagar, Medak District-502110 .....Defendant No.2

Please take notice that the Plaintiff/ Bank filed above suit against you for recovery of Rs. Rs.2,19,164,25ps together with interest thereon along with costs. The suit is posted to 31-10-2023 for your appearance. You are required to appear before the Hon'ble Court on 31-10-2023 at 10-30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

//BY ORDER OF THE COURT//
N. MANOHAR REDDY,
ADVOCATE,
16-11-419/2, Flat No.204,
II floor, Sri Shailaja Plaza,
Moosarambagh,
Hyderabad-36.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DIST. AND SESSIONS JUDGE: SANGAREDDY DISTRICT AT : SANGAREDDY
O.S.NO. 40 OF 2022

Between:
Nayakoti Eshwaramma ....Plaintiff
And
Narra Satyanarayana and others ....Defendants
To
17) Smt. Tonta Renuka, W/o T. Komariah,Aged about: 41 Yrs, OCC: Employee,R/O H.No. 16/107/1, Icrisat Colony,Phase II, Beeramguda, Ameenpur Mandal, Sangareddy Dist. - 502032 ...Defendant No.17

Please take notice that the above named plaintiffs herein filed the above suit for partition and separate possession Sy. No. 109 measuring area Ac. 4.16 gts, situated at Patancheruvu Town & Mandal, Sangareddy District. The Hon'ble Court directed you should appear on 31-10-2023 at 10.30 Am by in person or through advocate with due objections, If any. Failing which the matter decided as on merits infavour of the plaintiff by the Hon'ble Court to deeming that there are no objections in the plaintiffs matter.

// BY ORDER OF THE COURT//
M/s: NIMMANAGOTI SRINIVAS
Advocate
Cell No.9490356564,
Office: Plot no. 14,
Navya Nandana Vanam,
Navya Nagar colony, Beeramguda,
Ameenpur Mandal,
Sangareddy District – 502032.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DIST. AND SESSIONS JUDGE: SANGAREDDY DISTRICT AT :SANGAREDDY
I.A.NO. 144 OF 2022
IN
O.S.NO. 40 OF 2022

Between:
Nayakoti Eshwaramma ....Plaintiff
And
Narra Satyanarayana and others ....Defendants
To
17) Smt. Tonta Renuka, W/o T. Komariah,Aged about: 41 Yrs, OCC: Employee,R/O H.No. 16/107/1, Icrisat Colony,Phase II, Beeramguda, Ameenpur Mandal, Sangareddy Dist. - 502032 ....Defendant No.17

Please take notice that the above named plaintiffs herein filed the above suit for partition and separate possession Sy. No. 109 measuring area Ac. 4.16 gts, situated at Patancheruvu Town & Mandal, Sangareddy District. The Hon'ble Court directed you should appear on 31-10-2023 at 10.30 Am by in person or through advocate with due objections, If any. Failing which the matter decided as on merits infavour of the plaintiff by the Hon'ble Court to deeming that there are no objections in the plaintiffs matter.

// BY ORDER OF THE COURT//
M/s: NIMMANAGOTI SRINIVAS
Advocate
Cell No.9490356564,
Office: Plot no. 14,
Navya Nandana Vanam,
Navya Nagar colony, Beeramguda,
Ameenpur Mandal,
Sangareddy District – 502032.

బీఆర్ఎస్ మేనిఫెస్టోపై సంబురాలు



నవతెలంగాణ-బెజ్జంకి

మళ్లీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందించే సంక్షేమ పథకాల బీఆర్ఎస్ మేనిఫెస్టోపై మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. అదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోపై మండల బీఆర్ఎస్ శ్రేణులు టపాసులు,బాణ సంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానికేతరుల వైపు కేసీఆర్ మొగ్గుచూపటం సరికాదు

- మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్

నవతెలంగాణ-చేర్యాల

స్థానికులను కాదని స్థానికేతరుల వైపు సీఎం కేసీఆర్ మొగ్గుచూపటం సరైంది కాదని మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ అన్నారు.చేర్యాల మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాం కానీ గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తంచేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీకి అండగా నిలబడ్డామని, తెలంగాణ రాష్ట్రం కావాలని కాంగ్రెస్ లో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కాంగ్రెస్ హై కమాండ్ కి రాసిన లేఖలో మొదటి సంతకం తానే చేసానని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లేదని వాపోయారు. తనతో పాటు తన కుమారుడు కిరణ్ కుమార్ కూడా గత కొన్ని సంవత్సరాల నుండి జనగామ నియోజకవర్గ ప్రజల కోసం అనునిత్యం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. బిఆరెస్ పార్టీ కోసం ఎన్ని చేసినా కూడా పార్టీ తమను గుర్తించకపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు.

కేసీఆర్ మేనిపిస్టో విడుదల సందర్భంగా సంబరాలు



నవతెలంగాణ-తొగుట

మాటల్లో కాదు.. చేతల్లో హామీలను నెరవేర్చే సీఎం కేసీఆర్‌కే మూడోసారి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచే విధంగా మేనిపెస్టోను ప్రకటించిన సందర్భంగా తొగుటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ప్రజలు సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు బోధనం కనకయ్యకో ఆప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్,ఎంపీటీసీ లు వేల్పుల స్వామి, కొమ్ము శరత్,నాయకులు సుతారి రమేష్,చిలువేరి రాంరెడ్డి,చిలువేరి మల్లారెడ్డి,పాల లక్ష్మణ్ గౌడ్, మంగ నర్సింలు, పాత్కుల వెంకటేశం, రాజిరెడ్డి, నరేందర్ గౌడ్, తగరం అశోక్, అనిల్, మహేష్, నిఖిల్ రెడ్డి, అజాం, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

ఎమ్మెల్యే రఘునందన్ అబద్దాలకోరు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పచ్చి అబద్దాలకోరు అని బీఆర్ ఎస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ మండిపడ్డారు. ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. కమ్మర్ పల్లి నుంచి రేకులకుంట మల్లన్న దేవాలయం వరకు 2014లోనే అప్పటి ఎమ్మెల్యే రామలింగారెడ్డి వేయించారన్నారు. దీన్ని కూడా తానే వేయించానని ఎమ్మెల్యే రఘునందన్ రావు తన ఎన్నికల ప్రచారంలో చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. 2014లో నీవెక్కడున్నావని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు దేవున్ని కూడా రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే అబద్దాలకు కాలం చెల్లిందని వచ్చే ఎన్నికల్లో గెలిచేది కొత్త ప్రభాకర్ రెడ్డియేనని నొక్కి చెప్పారు. బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి,మున్సిపల్ యూత్ అధ్యక్షుడు దొమ్మాట భూపాల్,కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్,రైతుబంధు కన్వీనర్ బాల్ రెడ్డి,కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, నాయకులు గన్నె భూమిరెడ్డి,పల్లె రామస్వామి గౌడ్, బట్టు ఎల్లం, ఎన్గారి రాజిరెడ్డి, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, హార్డ్ వర్కర్ పండు, మహేష్ పలువురున్నారు.

రాష్ట్ర రెడ్డి సంఘాల సంయుక్త సమావేశం

నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర రెడ్డి సంఘాల సంయుక్త సమావేశం గజ్వేల్ పట్టణంలో నిర్వహించారు. ఆదివారం స్థానిక మల్లారెడ్డి గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్డి అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్లకు రెడ్డి కార్పొరేషన్ ఇస్తానని చెప్పి అధికారం లోకి రాగానే టిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చకపోవడం రాష్ట్రంలోని రెడ్లందరూ ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అప్పన్న రాంరెడ్డి ఏనుగు సంతోష్ రెడ్డి, గోపు జైపాల్ రెడ్డి, ఫైళ్ళ హరినాథ్ రెడ్డి, బద్దూరి వెంకటేశ్వర రెడ్డి,నరేందర్ రెడ్డి, డీకే వసంత రెడ్డి, రామిడి రామిరెడ్డి, జమ్ముల కృష్ణారెడ్డి మమతారెడ్డి, రాధికా రెడ్డి, పుష్పలత రెడ్డి, కాంతల నారాయణరెడ్డి, కంచర్ల రవీందర్ రెడ్డి, కంకణాల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, కిషన్ రెడ్డి. సందీ తిరుపతి రెడ్డి, ఎలిమినేటి సుమన్ రెడ్డి, వైవిరెడ్డి డాక్టర్ రామకృష్ణారెడ్డి, సురేందర్ రెడ్డి సతీష్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి, గుట్టెం మాధవరెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి తుమ్మల మధుకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి. కొత్తవెంకట్ రెడ్డి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిక



నవతెలంగాణ-తొగుట

రాబోయే ఎన్నికల్లో బీజేపీ బారి మెజార్టీతో గెలుపు తధ్యమని మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం అన్నారు.ఆదివారం మండలంలోని తుక్కాపూర్ గ్రామం నుండి సర్పంచ్, బీజేపీ పార్టీ అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి 50 మంది యువకులు ఎమ్మెల్యే మాధవ నేనీ రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బీజేపీలో చేరారని హర్షం వ్యక్తం చేశారు. కొంత మందితో దళితులకు వ్యతిరేకి రఘునందన్ రావు అని చెప్పించడం సరి కాదన్నారు. కొత్త ప్రభా కర్ రెడ్డి పదేళ్లు ఎంపీగా ఉండి తొగుట మండలానికి ఏం చేశారని ప్రశ్నించారు. దుబ్బాక నియోజవర్గంలో ఒక దళిత, బీసీ బంధు ఇవ్వలేదని, అదే సిద్దిపేట నియోజకవర్గం ఎలా ఇస్తున్నారన్నారు. దుబ్బాకలో ఎందుకు ఇవ్వట్లేదని మండిపడ్డారు. నియోజక వర్గంలో సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రభుత్వాన్ని అడిగావా అన్నారు.ఇప్పటి కైనా దళిత,బిసి బంధు,గృహలక్ష్మి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందాపూర్ సర్పంచ్ బొడ్డు నరసింహులు యాదవ్, ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర సింహారెడ్డి,ఉపాధ్యక్షులు స్వామి రెడ్డి,ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్ తదితరులు ఉన్నారు.